నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
సోమవారం 23 మే 2023

శ్రీ రేణుక ఎల్లమ్మ కంఠమేశ్వర ఆలయానికి విరాళం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని మైలారం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కంఠమహేశ్వర ఆలయానికి నల్ల మల్లారెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ పబ్బత్ రెడ్డి సంపత్ రెడ్డి. ఆదివారం 25 వేల రూపాయలు విరాళం అందించారు. గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ కంఠమహేశ్వర దేవతలు ప్రజలను సుఖ సంతోషాలతో ఉంచాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పోతర్ల మల్లికార్జున్ యాదవ్, దౌడు రమేష్, మారగాని సదానందం గౌడ్, మోట పోతుల సమ్మయ్య గౌడ్. పబ్బ కుమార్ స్వామి, తాళ్లపల్లి కిరణ్, పద్మ శేఖర్ గౌడ్, సుమన్. తదితరులు పాల్గొన్నారు.



మేడారంలో భక్తుల సందడి



నవతెలంగాణ- తాడ్వాయి

మేడారంలో సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ఆదివారం భక్తులు ప్రత్యేక ముక్కలు చెల్లించారు. జంపన్న వాగు వద్ద పుణ్య స్థానాల ఆచరించి, కళ్యాణ కట్ట వద్ద తలనీనాలు సమర్పించి, గద్దెల వద్దకు చేరుకుని పసుపు, కుంకుమ, చీరే సారే సమర్పించి ప్రత్యేక మొక్కలు చెల్లించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా, సరిహద్దు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో భారీగా తరలివచ్చారు. వీరికి ఎండోమెంట్ అధికారులు, పూజారుల ఆధ్వర్యంలో సకల సౌకర్యాలు కల్పించారు. దర్శనం అనంతరం బయట చెట్ల కింద విడిది చేసి సహపంక్తి భోజనాలు ఆరగించారు. అనంతరం ఎవరి ఊర్లకు వారు తిరుగు ప్రయాణం చేశారు. పూజారులు కొక్కర కష్ణయ్య, సిద్ధబోయిన రమేష్, మునీందర్, సిద్దబోయిన పాపారావు, అరుణ్, కాక సారయ్య, కాక కిరణ్, ఎండోమెంట్ అధికారులు క్రాంతి, రాజేశ్వర్, రమాదేవి, జగదీశ్వర్, బాలకష్ణ మధు పాల్గొన్నారు.

ఎవరిదీ పై 'చేయి'





జనగామ కాంగ్రెస్‌లో గందరగోళం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

జనగామ నియోజకవర్గ కాంగ్రెస్‌లో గందరగోళం నెలకొంది. కాంగ్రెస్ పార్టీ పిసిసి మాజీ ఛీఫ్ పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వర్గాలుగా మారిపోయింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తొలుత 6 జిల్లాల్లో 3 జిల్లాలకు డిసిసి అధ్యక్షులను నియమించారు. తాజాగా రెండు జిల్లాల డిసిసి అధ్యక్షులను ప్రకటించారు. జనగామ డిసిసి అధ్యక్షుడిని మాత్రం ప్రకటించలేదు. జనగామ డిసిసి అధ్యక్ష పదవిని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆశిస్తున్న విషయం విదితమే. అంతేకాదు, జనగామ కాంగ్రెస్ టికెట్‌నాశిస్తున్న 'కొమ్మూరి'కి డిసిసి పదవి దక్కనీయకుండా 'పొన్నాల' మంత్రాంగం నడుపుతున్నట్లు స్పష్టమైంది. ఈ క్రమంలోనే జనగామ డిసిసి అధ్యక్ష పదవిని ప్రకటించకపోవడంతో కాంగ్రెస్ పంచాయతీ న్యూఢిల్లీకి చేరింది. ఇద్దరు నేతలు న్యూఢిల్లీకి చేరుకొని ఎవరి ప్రయత్నాలు వాళ్లు చేసుకుంటుండడం గమనార్హం. దీంతో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణుల్లో అయోమయం నెలకొని వుంది. పార్టీ కార్యక్రమాలు రెండు వర్గాలు ఎవరికి వారే నిర్వహిస్తుండడం చర్చనీయాంశంగా మారింది.

జనగామ నియోజకవర్గ కాంగ్రెస్‌లో రెండు గ్రూపులు ఎవరికివారు కార్యక్రమాలు చేస్తుండడంతో పార్టీ శ్రేణుల్లో గందరగోళం నెలకొంది. టిపిసిసి నాయకత్వం సైతం ఇద్దరు నేతలకు అండదండలు అందచేస్తుండడంతో ఎవరికివారు ఎత్తులు, పైఎత్తులు వేస్తున్నారు. తాజాగా సిఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రలో పిసిసి మాజీ ఛీఫ్ పొన్నాల లక్ష్మయ్య పాల్గొనడానికి రాగానే 'కొమ్మూరి' వర్గం వ్యతిరేకంగా నినాదాలు చేసి అడ్డుకున్నారు. దీంతో 'భట్టి', 'కొమ్మూరి'తో చర్చలు జరిపి పాదయాత్రలో ఆధిపత్య పోరు వద్దని చెప్పినట్లు ప్రచారం జరిగింది. ఈ క్రమంలో ఈ పాదయాత్ర నుండి 'కొమ్మూరి' తప్పుకున్నారు. దీంతో 'పొన్నాల' వర్గం చురుగ్గా పాల్గొంది. దీంతో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అండదండలు 'కొమ్మూరి'కి, సిఎల్పీ నేత భట్టి విక్రమార్క అండదండలు 'పొన్నాల'కు వున్నట్లు ప్రచారం జరిగింది. ఈ క్రమంలో నియోజకవర్గంలో జరుగుతున్న కార్యక్రమాలన్నీ ఎవరికివారు రెండు వర్గాలుగా చేస్తుండడంతో పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది.

'కొమ్మూరి'కి అడ్డంకులు..

డిసిసి అధ్యక్షులను ప్రకటిస్తున్నా రనే ప్రచారం జరిగిన తొలి సందర్భంలోనే జనగామ డిసిసి అధ్యక్షుడిగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పేరును ప్రకటిస్తారని బలమైన ప్రచారం జరిగింది. దీనికి ప్రధాన కారణం పిసిసి మాజీ ఛీఫ్ పొన్నాల లక్ష్మయ్యకు గత ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌ను వయస్సురీత్యా తిరస్కరించారని ప్రచారం జరగడమే. చివరకు పార్టీ టికెట్ ఇచ్చినా వచ్చే ఎన్నికల్లో ఇక పార్టీ టికెట్ ఇవ్వరన్న బలమైన ప్రచారం జరిగింది. ఈ క్రమంలో జనగామ డిసిసి అధ్యక్షుడిగా వున్న జంగా రాఘవరెడ్డి వచ్చే ఎన్నికల్లో హన్మకొండ జిల్లాలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీ చేస్తానని ప్రకటించడంతో ఇక జనగామ డిసిసి అధ్యక్ష పదవి 'కొమ్మూరి'కేనని ప్రచారం జరిగింది. 'పొన్నాల'కు ప్రత్యా మ్నాయ నేత ఇక్కడ 'కొమ్మూరి' మినహా మరొకరు లేకపోవడం, ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం కలిగివుండడంతోపాటు స్థానికుడు కావడం ఆయనకు కలిసొస్తుందని పార్టీ శ్రేణులు బలంగా నమ్మాయి. ఈ క్రమంలో

తాడో పేడో ..

జనగామ జిల్లాలో, ప్రత్యేకించి జనగామ నియోజకవర్గ కాంగ్రెస్‌లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల్లో పిసిసి మాజీ ఛీఫ్ పొన్నాల లక్ష్మయ్య ఢిల్లీలో తన మంత్రాంగాన్ని నడుపుతున్నారని ప్రచారం జరుగుతుంది. ఎంత మంత్రాంగం నడిపినా టిపిసిసి అధ్యక్షుడి మద్దతు లేకపోతే చేయగలిగేదేమి వుండదని కూడా పార్టీలో ప్రచారం జరగడం గమనార్హం. 'పొన్నాల' ఎత్తులకు పైఎత్తులు వేయడానికి 'కొమ్మూరి' సైతం ఢిల్లీలో పాగవేసి తాడో పేడో తేల్చుకోవడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు ఆయన వర్గీయులు చెబుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కేవలం జనగామ డిసిసి అధ్యక్ష పదవిని మాత్రమే భర్తీ చేయకపోవడంతో పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి వ్యక్తమవుతుంది. త్వరలోనే శాసనసభ ఎన్నికలు వస్తున్నందునా పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడానికి డిసిసి అధ్యక్షుడిని ప్రకటించి పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని పార్టీ శ్రేణులు కోరుతున్నాయి.

జనగామ డిసిసి పదవిని 'కొమ్మూరి'కి దక్కకుండా 'పొన్నాల' అడుగడుగునా చెక్ పెట్టడం పట్ల ఆయన వర్గంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతుంది. ఈ క్రమంలో జనగామ డిసిసి అధ్యక్ష పదవిని పెండింగ్‌లో పెట్టించిన 'పొన్నాల'ను 'భట్టి' పాదయాత్రలో 'కొమ్మూరి' వర్గం అడ్డుకోవడం జరిగింది. ఈ క్రమంలో 'భట్టి' అభ్యర్థన మేరకు 'కొమ్మూరి' తప్పుకోవడంతో 'పొన్నాల' యాత్రలో చురుగ్గా పాల్గొనగలిగారు. ఈ వ్యవహారం పార్టీలో భిన్నమైన సంకేతాలనిచ్చింది. హాత్ సే హాత్ జోడో యాత్రను నియోజకవర్గంలో ఇద్దరు నేతలు ఎవరికి వారు చేశారు.

నష్టపోయిన రైతులు, బాధితులను ఆదుకోవాలి

సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

గాలి దుమారం, భారీ వర్షం వల్ల నష్టపోయిన రైతులు, బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల వ్యాప్తంగా దెబ్బతిన్న పంట పొలాలను మామిడి తోటలను ఇండ్లను పార్టీ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ మండలంలో శనివారం సాయంత్రం వీచిన బలమైన ఈదురు గాలులకు మండలంలోని అనేక గ్రామాలలో ఇండ్లు పంట పొలాలు మామిడి తోటలు దెబ్బతిన్నాయని వెంటనే అధికారులు పరిశీలించాలని సర్వే నిర్వహించి నివేదికలు పంపాలని డిమాండ్ చేశారు. పస్రాలోని పోలీస్ స్టేషన్ సమీపంలోని పేద ముస్లిం కుటుంబం ఇల్లుపై చెట్టు పడి గోడ కూలి ఇల్లు దెబ్బతిన్నదని అన్నారు. కోటగడ్డలోని దుబ్బాక రవీందర్‌రెడ్డి ఇంటి పైకప్పు మొత్తం లేచిపోయిందని పేర్కొన్నారు. వెంటనే రెవెన్యూ అధికారులు ఈ ఇండ్లను, మండలంలోని దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ గాలి దుమారము గత 40 సంవత్సరాల కింద వచ్చిందని తిరిగి ఇంత గాలి ఈరోజు వచ్చిందని రైతులు పేర్కొన్నారు. మండలంలోని మామిడి తోటలు గతంలో కొంత వర్షాలకు గాలివానలకు దెబ్బతిన్నాయని, ఇప్పుడు పూర్తిగా మామిడి తోటలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. వెంటనే హార్టికల్చర్ అధికారులు పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పొదిల్ల చిట్టిబాబు, గొంది రాజేష్ సీనియర్ నాయకులు అంబాల పోషలు సామ చంద్రారెడ్డి దుబ్బాక రవీందర్ రెడ్డి, ఎండి హసీనా, దుబ్బాక పద్మ తదితరులు పాల్గొన్నారు.

పట్టాలివ్వాలని సీఎంకు మెమోరండం

చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్‌కు ధన్యవాదాలు : సీపీఐ(ఎం)



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా /ఎన్జీఓస్ కాలనీ

హనుమకొండ జిల్లాలో అనేక సంవత్సరాలుగా చెరువు శిఖం భూముల్లో వివిధ పార్టీల ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకొని నివాసముంటున్న నిరుపేదలందరికీ, ఎఫ్‌టీఎల్, నీటి పారకం లేని శిఖం భూముల్లో జీఓ 58 ప్రకారం పట్టాలు ఇవ్వాలని ఈనెల 20న చీఫ్‌విప్, ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ సీఎం కేసీఆర్‌కు మెమోరాండం ఇవ్వడం హర్షించదగ్గ విషయమని సీపీఐ(ఎం) పేర్కొంది. ఆదివారం హనుమకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరుపేదల తరపున చీఫ్‌విప్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టీ ఉప్పలయ్య మాట్లాడుతూ.. హనుమకొండ మండలం, వర్ధన్నపేట నియోజకవర్గం, గోపాలపురం చెరువు శిఖం భూమి సర్వే నెంబరు 89లో సుమారు 1500 మంది గత సంవత్సర కాలంగా గుడిసెలు వేసుకొని నివాసముంటున్నారని అన్నారు. చీఫ్‌విప్ వినయ్ భాస్కర్ ముఖ్యమంత్రిని కలిసి పేదల తరపున చెరువు శిఖం భూముల్లో కూడా 58 జీవో ప్రకారం పట్టాలు ఇవ్వాలని కోరినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వాంకుడోత్ వీరన్న, వల్లపు లింగమూర్తి, వల్లెపు రాజు, ఎస్ రాజేష్, చెట్లపల్లి లక్ష్మి మురళి, సుజాత, పేదలు పాల్గొన్నారు.

పేద లకు పట్టాలు వచ్చేంతవరకు దాస్యం వెన్నంటి ఉండాలి



నవతెలంగాణ-హన్మకొండ

పేద ప్రజలకు 58 జీవో ప్రకారం పేద ప్రజలకు పట్టాలు వచ్చేంతవరకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ గుడిసె వాసుల వెన్నంటే ఉండాలని సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు, సౌత్ కార్యదర్శి మంద సంపత్ అన్నారు. ఆదివారం 31 వ డివిజన్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం గుడిసేవాసులతో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని వేల కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయన్నారు. వారికి 58 జీవో ప్రకారం పట్టాలు ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ చొరవ తీసుకొని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రోజువారీ కూలీలుగా, ఇండ్లల్లో పని చేసుకుంటూ, సిటీకి వలస వచ్చిన పేదలు ఉన్నారు. దిన్ దాయాలనగర్, మహాత్మా జ్యోతిరావు పూలే నగర్, కోట చెరువు, ప్రగతినగర్, బంధం చెరువు లలో వేల సంఖ్యలో సంవత్సరాల తరబడి జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లడం తో పాటు జీవో కన్వర్షన్ చేసి పెదలందరికి పట్టాలు వచ్చేవిదంగా కృషి చేయాలని అన్నారు. ఏదేమైనా ముఖ్యమంత్రి కేసీఆర్ దష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సౌత్ మండల కమిటీ సభ్యులు నోముల కిషోర్, కంచర్ల కుమరస్వామి, ఎన్నాం వెంకటేశ్వర్లు, రాజు, రమేష్, సంపత్, దుర్గ, అనిత, రాణి, రమ తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో నగరం అభివృద్ధి

బల్దియా కమీషనర్‌గా షేక్ రిజ్వాన్ బాషా బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-వరంగల్

అందరి సహకారంతో నగరం లో అభివద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు.వరంగల్ మహా నగర పాలక సంస్థ కమీషనర్ గా షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం సాయంత్రం ప్రధాన కార్యాలయం లో పదవి బాధ్యతలు స్వీకరించారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని ఒంగోలు జిల్లా ,2017 బ్యాచ్ , మొదటగా రాజన్న సిరిసిల్ల జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ,జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో అదనపు కలెక్టర్ గ 3నెలలుగా, అనంతరం అదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పని చేసి వరంగల్ మహా నగరపాలక సంస్థ కమిషనర్ గా ఆదివారం సాయంత్రం 6:18 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. రెండు నెలల తరువాత పూర్తి స్థాయి కమిషనర్ నియామకం కావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అదనపు కమీషనర్ అనిస్ ఉర్ రషీద్, సీ.ఎం.హెచ్.ఓ. డా.రాజేష్, సీ.హెచ్.ఓ. శ్రీనివాసరావు, పిఆర్ ఓ ఆయూబ్ అలీ, జాక్ అధ్యక్షులు గౌరీ శంకర్, ఆర్ ఓ షాహ్జాది బేగం, పర్యవేక్షకులు రావుల ఆనంద్, సంతోష్,సిబ్బంది తదితరులు కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలసి మొక్కలను అందజేసి శుభా కాంక్షలు తెలిపారు.విభాగాల వారిగా అధికా రులతో పరిచయం చేసుకున్న కమీషనర్ అనంతరం మాట్లాడుతూ జీ డబ్ల్యూ ఎంసీ పరిధిలో వివిధ పథకాల క్రింద ఆయా విభాగాల ద్వారా కొనసాగుతున్న, పెండింగ్ లో ఉన్న, చేపట్టబోయే అభివద్ధి పనుల అప్డేటెడ్ సమాచారం సంబంధిత విభాగ అధికారుల వద్ద సిద్ధంగా ఉండాలని, విభాగాల వారిగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తానని ఈ సందర్భంగా కమీషనర్ అన్నారు.

గాలి వాన బీభత్సం



నవతెలంగాణ - శాయంపేట

మండలంలో శనివారం సాయంత్రం వీచిన గాలి వాన బీభత్సానికి జనం అతలాకుతలం అయిపోయారు. చేతికి అందివచ్చిన మామిడికాయలు గాలి దుమారానికి రాలిపోయాయి. పెద్దకోడేపాక గ్రామంలో గాలి దుమారానికి 26 ఇండ్ల పైకప్పు రేకులు లేచిపోగా, రెండు ట్రాన్స్ఫార్మర్లు కూలిపోయాయి. 30 విద్యుత్ స్తంభాలు విరిగిపోగా కరెంటు తీగలు తెగిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరాను అధికారులు నిలిపివేశారు. ట్రాన్స్కో ఏఈ రాజ్ కుమార్ సిబ్బందితో మరమ్మతు పనులు చేస్తున్నారు. గాలి దుమారపు వర్షాలకు ఇండ్ల పైకప్పు రేకులు లేచిపోగా ఇంట్లో ఉన్న బియ్యం, నిత్యవసర వస్తువులు తడిచి ముద్దయినప్పటికీ రెవెన్యూ అధికారులు సందర్శించిన పాపాన పోలే దనీ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పం దించి నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని సర్పంచ్ ప్రకాష్‌రెడ్డి కోరుతున్నారు.

కూలిన చెట్లు, విరిగిన కొమ్మలు, రాలిన కాయలు



నవతెలంగాణ-గోవిందరావుపేట

వాన బీభత్సం అంతా ఇంతా కాదు. శనివారం సాయంత్రం వీచిన గాలివానకు మండల వ్యాప్తంగా అనేక చెట్లు నేల వాలాయి. రహదారులు మూసుకుపోయాయి. సుమారు 50 కి పైగా ఇళ్లల్లో పైకప్పులు ఎగిరిపోయాయి. మూడు గ్రామాల్లో ఇండ్లపై చెట్లు కూలిన ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతోఆయా కుటుంబాలు ఊపిరి పీల్చుకున్నాయి. సుమారు 100కు పైగా ఎకరాల్లో మామిడి కొమ్మలు విరిగిపడగా కాయలు చెట్లకు లేకుండా రాలిపోయాయి. గతంలో కురిసిన అకాల వర్షాలకు కాయ లు నాణ్యత దెబ్బతినగా ఈ వర్షానికి కాయలు పూర్తిగా రాలిపోయాయని మామిడి రైతులు తెలుపుతున్నారు. ఆదివారం కావడంతో అధికారులు ఎవరూ అందుబాటులో లేరు. ప్రభుత్వం అధికారులు స్పందించి సర్వే నిర్వహించి న్యాయం చేయాలని లేచిపోయిన ఇళ్ల యజమానులు కాయలు రాలిన మామిడి రైతులు పంట నేల వాలిన వరి పొలాల రైతులు కోరుతున్నారు.


రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం మండపాక గ్రామ సమీప 163 జాతీయ రహదా రిపై రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని ఒకరు మతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం వెంకటా పురం మండలం బర్లగూడెం గ్రామానికి చెందిన తల్లడి రవి(39) ఏటూరునాగారం మీదుగా బర్లగూడెం వరకు ద్విచక్ర వాహనంపై వెంకటాపురం నుండి ఏటూరునాగారం వెళ్తుండగా మరో ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొంది. ఈ ప్రమాదంలో రవి తీవ్రంగా గాయప డ్డాడు. మరో ఇరువురికి స్వల్పంగా గాయాలయ్యాయి. గమనించిన వాహనదారులు అంబులెన్స్‌లో క్షతగాత్రులను ఏటూరు నాగారం ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చారు. చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కొరకు ములుగు ప్రభుత్వ హాస్పి టల్ కి రిఫర్ చేయగా ములుగు తరలించేలోగా రవి మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయ. ఒక్కసారిగా గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తన భర్త మరణానికి కారణమైన ద్విచక్ర వాహన దారులపై చర్యలు తీసుకోవాలని, మృతుడి భార్య ప్రమీల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వాజేడు ఎస్సై అశోక్ తెలిపారు.

దిశ ప్రొటెక్షన్ సభ్యులకు గుర్తింపు కార్డులు జారీ



నవతెలంగాణ-గోవిందరావుపేట

దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ మండల సభ్యులకు ఆదివారం దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండర్ అండ్ చైర్మన్ బివి రాజు ఆదేశాల మేరకు సంస్థ ములుగు జిల్లా అధ్యక్షులు పెనుమత్స మాధురి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిల్లల లీలా రాణి లు గుర్తింపు కార్డులను జారీ చేశారు. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ గోవిందరావుపేట మండల అధ్యక్షురాలిగా దొరిసోజు జయమ్మ నియమిస్తూ మిగతా సభ్యులకు గుర్తింపు కార్డులను అందించారు. ఈ సందర్భంగా జయమ్మ మాట్లాడుతూ సామాజికంగా గృహపరంగా మహిళలు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పట్ల దిశా కమిటీ సభ్యులు సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తారని అన్నారు. సీహెచ్ వసంత ఝాన్సీ రాణి, పాలువాయి సుజాత, మురహరి యాదలక్ష్మి జి భవాని, ఏ సరస్వతి, సిహెచ్ మన్నెమ్మ, ఎం శ్రావణి, డి ధనమ్మ, పి సజన, టి ఉని, కే కైక, ఎల్ అచ్చమ్మ, పి యకలక్ష్మి తదితర కమిటీ సభ్యులు ఉన్నారు.

ప్రగతి పథంలో భూపాలపల్లి..

జిల్లాలో అట్టహాసంగా తెలంగాణ శతాబ్ది ఉత్సవాలు..
పారదర్శకంగా రెండు పడకల ఇళ్ల పంపిణీ...
సింగరేణి క్వార్టర్స్ పంపిణీలో వస్తున్న దుష్ప్రచారం పూర్తి అవాస్తవం..
ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి ప్రగతి పథంలో దూసుకుపోతుందని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు భూపాలపల్లి పర్యటనలో భాగంగా భూపాలపల్లి మున్సిపాలిటీకి 50 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరగా తక్షణమే 30 కోట్ల నిధులను కేటాయించి పనులు ప్రారంభించుకోమని జీవో విడుదల చేయడం జరిగిందని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణరెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతితో కలిసి రమణారెడ్డి మాట్లాడుతూ.... భూపాలపల్లి నియోజవర్గాన్ని అన్ని రంగాలుగా అభివృద్ధి దిశగా అడుగులు వేయడానికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజ్, ఆయుష్ కాలేజ్, మెడికల్ కాలేజ్ తరగతుల పనులకు వెన్నుదన్నుగా నిలిచిన రాష్ట్ర వైద్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూపాలపల్లి పట్టణంలో దీర్ఘకాలికంగా ఉండే సమస్యల పట్ల వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ఒక్కొక్క హామీని నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. రూ.30 కోట్లతో భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని గుర్తు చేశారు. ఇప్పటికే అంబేద్కర్ సెంటర్లో రూ.4 కోట్ల సిఎస్ఆర్ నిధులతో సుందరీకరణ పనులను ప్రారంభించామన్నారు. భూపాలపల్లికి ఔటర్ రింగ్ రోడ్డు కి ఇప్పటికే ప్రభుత్వం స్థానికంగా ఉన్న అధికారులకు ఒక ప్రైవేటు ఏజెన్సీద్వారా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తద్వారా అనధికారికంగా ఎన్ని కిలోమీటర్లు వస్తుందో ఏ ప్రాంతం నుంచి ఏ ప్రాంతానికి రోడ్డు నిర్మాణం జరుగుతుందనే సర్వే జరుగుతుందని త్వరలోనే ఆ వివరాలు కూడా వెల్లడిస్తామని తెలిపారు. ఆగస్టు చివరి నాటికి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంభించేలా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. జివో 76 ప్రకారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీ యాదవ కాలనీ వాసులకి పట్టాలను పంపిణీ చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి ఇటీవలే శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులు,జిల్లా పరిషత్, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్లతో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర శతాబ్ది ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించాలని ఆదేశించగా వారి ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జూన్ 2వ తేదీ నుంచి 21వ వరకు ఎంతో అట్టహాసంగా నిర్వహిస్తామని తెలిపారు. నాడు తెలంగాణ ఉద్యమ సమయంలో మన రాష్ట్రం మనకు వస్తే ఎంతో పురోగతి చెందుతుందని అద్భుతమైన ఫలితాలను తీసుకుంటామని అన్న మాట ప్రకారమే తెలంగాణ రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని గుర్తు చేశారు. ఇటీవలే సింగరేణికి కేటాయించిన క్వార్టర్స్ పంపిణీ విషయంలో ప్రతిపక్ష పార్టీలు సింగరేణి సంబంధించిన వ్యతిరేకవర్గం 400 క్వార్టర్స్ వేరే వారికి అప్పజెప్పున్నామని దుష్ప్రచారం చేస్తున్నారని ఇది పూర్తి అవాస్తవమన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లా పంపిన విషయంలో మొదటి దశ ఇళ్ల పంపిణీ విజయవంతంగా జరిగిన క్రమంలో రెండవ దశ కూడా ఇల్లుల యొక్క సుందరికరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో లబ్ధిదారులను కూడా పారదర్శకంగా ఎంపిక చేసి వారికి త్వరలోనే ఇళ్లను అందజేయడం జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు,వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ శ్రీమతి గండ్ర జ్యోతి మాట్లాడుతూ...భూపాలపల్లి మున్సిపాలిటీకి 30 కోట్ల నిధులు కేటాయించిన గౌరవ తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావుకు జిల్లా పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కులవృత్తులను ప్రోత్సహిస్తూ వారి ఆర్థిక జీవనానికి బాసటగా నిలుస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్తు మేలో కూడా నిండుకుండలతో చెరువులు, పేద మధ్యతరగతి కుటుంబాలకి కార్పొరేట్ స్థాయిలో విద్య తదితరవి మెరుగు పర్చారన అన్నారు. 100 పైచిలుకగా ఉన్న గురుకులాలు నేడు 1000 పైచిలుకగా మారి సామాన్యుడి కొడుకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అభ్యసించడం చాలా గర్వకారణంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో , జెడ్పి వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, భూపాలపల్లి బి.ఆర్.ఎస్ టౌన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్, స్థ కౌన్సిలర్లు బద్ది సమ్మయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. .

దేశానికే దిశా నిర్ధేశం చూపిన మహనీయుడు రాజీవ్ గాంధీ

కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ - ములుగు

దేశానికే దిశా నిర్దేశం చూపిన మహనీయుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క అన్నారు. నవ భారత నిర్మాత నవ యువతకు స్ఫూర్తి ప్రదాత రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ సమసమాజ స్థాపన కోసం చేసిన కృసి మరువలేనిదని అన్నారు. ప్రపంచంలో ఎక్కడో పుట్టిన కంప్యూటర్ రంగాన్ని మన దేశానికి పరిచయం చేసి ఎంతో మంది విద్యార్థులు సాంకేతిక విద్యను నేర్చుకులనేలా చేసింది రాజీవ్ గాంధీనే అని గుర్తు చేశారు. గ్రామాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ ఎంతగానో కషి చేశారని, ఐటీ రంగంలో నేడు ఇండియా అగ్రగామిగా ఉందంటే అది రాజీవ్ గాంధీ కృషి ఫలితమే అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నియోజక వర్గ కో ఆర్డినేటర్ గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుంటోజు శంకరయ్య,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, పట్టణ అధ్యక్షులు వంగ రవి యాదవ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి మధు,యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వంశీ కష్ణ,మాజీ ఉప సర్పంచ్ ఏళ్లవుల అశోక్, ఓరు గంటి అనీల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

కాజీపేటలో ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి



నవతెలంగాణ- కాజీపేట

హనుమకొండ జిల్లా కాజీపేట చౌరస్తాలో రాజీవ్ గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశాన్ని నవశకంలోకి నడిపించిన గొప్ప నాయకుడని అన్నారు. దేశ యువతకు స్ఫూర్తి ప్రధాతగా నిలిచారన్నారు .దేశ అభివద్ధి, ప్రజల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు చేపట్టిన మహనీయుడని కొనియాడారు. కులాలకు మతాల కతీతంగా అబివృద్ధి సంక్షేమ ఫలాలు అందరికి కాంగ్రెస్ హయాంలో అందాయన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలను కులాలు, మతాలుగా విడగొడుతూ చిచ్చు పెడుతుందని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో ఏర్పాటు చేసిన అనేక ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ బడా పెట్టుబడిదారులకు అమ్మేస్తూ ఇష్టారాజ్యంగా మోడీ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఇటీవల కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి అక్కడి ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. అనేక త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, విద్యార్థి నిరుద్యోగుల కలల్ని నిర్వీర్యం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి కూడా ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీరాజాలి, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ రేపల్లె శ్రీనాథ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు కోటేశ్వర్, బోయిని కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె రంగనాథ్, స్టేట్ ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ సందుపట్ల ధనరాజ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొడిపాక గణేష్, పిఎసిఎస్ డైరెక్టర్ మెరుగు రాజయ్య యాదవ్ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి.పర్వీన్, చిన్న, మల్ల, రాజు, మండల సమ్మయ్య, కందికొండ రాజు, కట్ల భరద్వాజ్, సందెల విజయ్ కుమార్, ఇమ్మడి బాబు, రాజారపు స్వామి, బైరి వరలక్ష్మి లింగమూర్తి, వస్కుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండలంలోని బొమ్మపూర్ గ్రామానికి చెందిననాగుల బుచ్చమ్మకుముఖ్యమంత్రి సహాయనిధి నుండి 26 వేల చెక్కుమంజూరు కాగా ఆదివారం మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులుబండం లక్ష్మారెడ్డిసర్పంచి ఓడేటి పద్మా రవీందర్ రెడ్డిసర్పంచి ఓడేటి పద్మా రవీందర్ రెడ్డిటీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగోల్కొండ కిరణ్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులువిన్నపరెడ్డి భాస్కర్ రెడ్డిగ్రామ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

చిట్యాల ఎస్ఐ శాఖాన్‌కు రివార్డు అందజేత

నవతెలంగాణ-చిట్యాల



ట్రాఫిక్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిట్యాల ఎస్ఐ ఎండి శాఖాన్‌కు భూపాలపల్లి ఎస్పీ సురేందర్ రెడ్డి రివార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ షాఖాన్ మాట్లాడుతూ ట్రాఫిక్ విభాగంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రాణం కన్నా ఏదీ విలువైంది కాదని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అవగాహన కల్పించామన్నారు. ఇందుకు రివార్డు అందుకోవడం జరిగిందని తెలిపారు. ట్రాఫిక్ విభాగంలో తన ప్రతిభను గుర్తించి రవార్డు అందజేసిన ఎస్పీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో పాడే గేదె మృతి

నవతెలంగాణ - కాటారం



కాటారం మండలం లోని విలాసాగర్ గ్రామంలో ఆదివారం ఉదయం విద్యుత్ షాక్‌కు గురై గేదె మృతిచెందింది. దామరకుంట గ్రామానికి చెందిన రైతు సింగన వేణి మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం విలాసాగర్ గ్రామంలోని బండం స్వామి ఇంటిదగ్గర స్తంభం సపోర్ట్ వైరు తగిలి సంఘటన స్థలంలోని గేదె మృతి చెందిందని వాపోయాడు. దీంతో సుమారు రూ.60000 ఆస్తి నష్టం వాటిల్లిందని ఆవేదన చెందారు. ఈ పాడిపైన జీవనాధారం సాగించే తన కుటుంబం ఆధారం కోల్పోయిందని విద్యుత్ శాఖ, ప్రభుత్వం సంయుక్తంగా ఆదుకోవాలని రైతు విజ్ఞప్తి చేస్తున్నారు. తన పశువు మతి కి విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే రైతు ఆరోపించారు.

షాట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్‌తో మండలంలోని నాచారం గ్రామానికి చెందిన కలవేని సమ్మయ్య అనే నిరుపేద కుటుంబానికి చెందిన పూరిళ్లు దగ్ధమైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది.బాధితుని, గ్రామస్తుల పూర్తి కథనం ప్రకారం సమ్మయ్య ఉదయమే పొలం పనులకు వెళ్ళాడు మధ్యాహ్నం సమ్మయ్య ఇంట్లో పొగతో కూడిన మంటలు చెలరేగడం స్థానికులు గమనించి బాధితునికి సమాచారం ఇచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు.అప్పటికే ఇల్లు పూర్తిగా దగ్ధమైయింది.ఇంట్లో నిత్యావసర సరుకులు, బట్టలతోపాటు సర్వం బుగ్గియ్యాయి.బాధిత కుటుంబం కట్టుబట్టలతో రోడ్డున పది రూ.లక్ష పైగా ఆస్తి నష్టం జరిగినట్లుగా కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరైయ్యారు. ఆర్థికంగా సమ్మయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

యాదవ సంఘం ఆర్థిక సాయం


నవతెలంగాణ-చిట్యాల



ప్రమాదవశాత్తు కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో పూరిగుడిసెలు దగ్ధమైన సంఘటనలో చిట్యాల మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్ గ్రామానికి చెందిన దానవేని తిరుపతి ఇళ్ళ మంటల్లో పూర్తిగా దగ్ధమైపో వడంతో స్పందించిన యాదవ సంఘం ఆధ్వర్యంలో అతని కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో చింతకుంటరామయ్యపల్లి శ్రీ కృష్ణ యాదవ సంఘం సభ్యులు చేయూతనిచ్చారు. మానవతా దకృథంతో రూ.35 వేల ఆర్థికసాయం అందజేసినట్లు తెలిపారు. యాదవ సంఘం సభ్యులు అబ్బెంగుల రాజయ్య, బుట్టి ఉపేందర్, కొప్పుల కుమార్, జెట్టి తిరుపతి,దానవేని రాయకొమ్ము, అశోక్, నరేష్, ఓదెలు ,సమ్మయ్య,అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

గార్డెన్ టౌన్ హాల్ ముందు వైద్య శిబిరం

నవతెలంగాణ - హనుమకొండ



హనుమకొండ పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం గార్డెన్ లోని టౌన్ హాల్ ముందు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. వాకర్స్ ఇంటర్నేషనల్ 303 రీజినల్ కౌన్సిలర్ తడక కుమారస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిరీష్మ మాట్లాడుతూ... నిత్యజీవితంలో ఆరోగ్యానికి ప్రతి ఒక్కరు కొంత సమయాన్ని కేటాయించి నడక, వ్యాయామం, యోగా ఇతరత్రా ఏదైనా ఒక వ్యాపకం పెట్టు కుంటే ఆరోగ్యంగానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. కుమారస్వామి మాట్లాడుతూ.. డాక్టర్ శిరీష్మ సేవలను పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు ఉచితంగా వైద్యం, మందులు సరఫరా చేయడం గొప్ప విషయ మని అభినందించారు. అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. పబ్లిక్ గార్డెన్ వాకర్స్ శ్రేయస్సు కోసం ఎప్పటికీ పాటు పడతానని అన్నారు. అనంతరం వైద్య బందాన్ని సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు పరకాల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి నిమిష కవి విజయ్ కుమార్, కోశాధికారి బూర గాంధీ, జాయింట్ సెక్రెటరీ బొజ్జ చంద్రమౌళి, ఈసీ మెంబర్స్ పులి జ్యోతి రెడ్డి, సుంకరి రవికుమార్, సీనియర్ పురుష, మహిళ వాకర్స్‌తో పాటు వైద్య బందం, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్యశిబిరం


నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



పేదరికంలోనుంచి కష్టపడి చదువుకున్న యువ డాక్టర్లు సమాజానికి తమ వంతు సాయంగా పేదలకోసం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. హనుమకొండ లోని 57 వ డివిజన్ గాంధీనగర్ కాలనీ లో గురు రెయిన్ బో హాస్పిటల్ డాక్టర్లు ,హెల్తీ పబ్లిక్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా నిర్వహించారు. 57వ డివిజన్ కార్పొరేటర్ నల్ల స్వరూప రాణి ప్రారంభించారు. చాలామంది రోగులకు ఉచిత వైద్యపరీక్షలు చేసి అవసరమైన మందులను అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బోయిని రాజేష్ (ఎండీ జనరల్ మెడిసిన్), చెవి ముక్కు గొంత డాక్టర్ చేతన్,స్త్రీల వ్యాధి నిపుణులు ప్రణీత, పిల్లల వైద్య నిపుణులు వేణు,శ్వాస కోశవ్యాధి నిపుణులు గాదె భరత్ పాల్గొన్నారు.

నవోదయలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ - శాయంపేట



మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో 2002 - 03 10వ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులందరూ ఒకే వేదికపై కలుసుకొని ఆత్మీయంగా పలకరించుకుంటూ, నాటి మధురస్మృతులను నెమరు వేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు సూర్యప్రకాష్, రామ్మూర్తి, కోటేశ్వర్, వేణు, మామిడి రమేష్ లను విద్యార్థులు శాలువా, మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మామిడి పథ్వి, ప్రిన్సిపల్ అనురాధ, పూర్వ విద్యార్థులు సురేందర్ రెడ్డి, ప్రభాకర్, రాజు, రజని, త్రివేణి, లావణ్య, శిరీష, వంశీ, శ్రీనాథ్, రినాకర్, నాగరాజు, త్రిశూల్, కిరణ్, శివ పాల్గొన్నారు.

తరుగు తీస్తే సమాచారం ఇవ్వండి : సీఐ

నవతెలంగాణ - నడికూడ



సిపి ఏవి రంగనాథ్ ఆదేశాల మేరకు ఆదివారం నడికుడ గ్రామంలోని ఐకెపి సెంటర్స్‌ను పరకాల సిఐ కిషన్, నడికూడ మండల సబ్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ బాబు, స్థానిక సర్పంచ్ ఊర రవీందర్ రావు తో కలిసి సందర్శించారు. అక్కడ ఉన్న రైతులను పరామర్శించి వారికున్న సమస్యలను అడిగి తెలు సుకున్నారు. రైతులకు ఎలాంటి సమస్యలున్న అలాగే తరుగు తీసిన పోలీసులకు సమాచారం ఇస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కాంట్రాక్టర్ సంపత్‌తో సమస్యల గురించి రాంపూర్ మిల్ వద్ద అన్లోడింగ్ సమస్య ఉందని తెలిపారు. ఈ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని అన్నారు. కొనుగోలుదారులు రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, పోలీస్ సిబ్బంది, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం

ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క

నవతెలంగాణ- తాడ్వాయి



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ఏఐసీసీ మహిళా అధ్యక్షురాలు, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. ఆదివారం మండలంలోని కాల్వపల్లి గ్రామంలో నూతన కాంగ్రెస్ గద్దెను నిర్మించి, కాంగ్రెస్ జెండాను పిఏసిఎస్ డైరెక్టర్ ఆషాడం మల్లన్న అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీతక్క మాట్లాడుతూ నీళ్ళు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రైతు రుణమాఫీ ఒకేసారి చేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని అన్నారు. జూడో యాత్ర ద్వారా నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని సందర్శించి అందరి ప్రజల మనోభావాలను, కష్టసుఖాలను తెలుసుకున్నామని, దీంతో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతంగా మారిందన్నారు. అనంతరం కాల్వపెల్లిలో జరుగుతున్న బడే రవి- లావణ్య నూతన వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం రాత్రి గాలి దుమార బీభత్సవానికి కాల్వపల్లిలో ఇండ్ల పైకప్పులు లేసిపోయి, గోడలు కూలి, నష్టపోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని, వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ ఆషాడ మల్లయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ సిద్దబోయిన శ్రీనివాస్, నాయకులు కుడుముల సారయ్య, పురుషోత్తం నారాయణ, అంబటి ఓదేలు, పరీశనేని నరసింహులు, సిద్దబోయిన నర్సింగరావు, కుడుముల సుగుణ, పుల్లక్క, గోపనబోయిన ఓదెలు, గంగుల నరేష్, కొప్పుల జగన్నాథ రావు, బడే యాదగిరి, మద్దూరి రమేష్, వెంకటయ్య, భూషబోయిన పుల్లయ్య, వెంకటయ్య, సతీష్, సమ్మయ్య, పురుషోత్తం, రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర పాలన అందించిన మహా నేత రాజీవ్‌గాంధీ

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి, ఎంజిఎం కూడలి వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి టైలర్ స్ట్రీట్‌లో రాజీవ్ గాంధీ విగ్రహానికి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి పూల మూల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడిగా ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టి సమర్థవంతంగా సుస్థిర పాలన అందించిన రాజకీయ నాయకుడిగా రాజీవ్ గాంధీ చరిత్రకెక్కారన్నారు. దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేశాడని, సాంకేతిక విప్లవం ద్వారా దేశాన్ని ప్రపంచ దేశాలతో పోటి పడే విధంగా చేసింది రాజీవ్ గాంధీ అని కొనియాడారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో సంస్కరణల ఆద్యుడు రాజీవ్ గాంధీ అన్నారు. ప్రభుత్వ రంగ టెలికాం కంపెనీలు ఎంటీఎన్ఎల్, బీఎస్ఎన్ఎల్ అభివృద్ధి చేశారన్నారు.ఐటీ రంగంలో నేడు ఇండియా అగ్రగామిగా ఉందంటే అది రాజీవ్ గాంధీ కృషి ఫలితమే అన్నారు. రాజీవ్ సంస్కరణ ఫలితాలు మనం ఇప్పుడు అనుభవిస్తున్నామని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాల కోసం, పార్టీ అభివృద్ధికోసం పాటుపడాలన్నారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, వర్ధన్నపేట నియోజకవర్గ బాధ్యులు నమిండ్ల శ్రీనివాస్, కార్పోరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, జిల్లా నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్సే...

నవతెలంగాణ-పరకాల



రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ పార్టీ అని జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక పోచమ్మ గుడి సమీపంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కటుకూరి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయగా జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబ పాలన నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు చీదరించుకుంటున్నారని అన్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందని, అదే ఫలితం తెలంగాణ రాష్ట్రంలో రాఋందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ నియంత్రణ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని నేటి వరకు రైతు రుణమాఫీ చేపట్టకపోవడం దిక్కుమాలిన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. ధనిక రాష్ట్రం అంటూ అప్పుల రాష్ట్రంగా తీర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. అనంతరం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు . మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య ,నియోజకవర్గం ఇంచార్జ్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి , రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి సౌజన్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ,నడి కూడా మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ,కౌన్సిలర్ పంచగిరి జయమ్మ ,నాయకులు మచ్చ సుమన్, చంద్రమౌళి ,రాజిరెడ్డి ,ఆలీ ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలి.
ప్లీనరీని విజయవంతం చేయండి
టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ప్రజా సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కెసిఆర్ పాలనకు చరమగీతం పాడాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బాతాలరాజ్ భవన్ లో జరిగిన సమావేశానికి కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు... రాష్ట్రంలో కేసీఆర్ పాలన పట్ల ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని అన్నారు. కేసీఆర్ సొంత ప్రయోజనాలు తప్ప ప్రజా ప్రయోజనాల కోసం ఆలోచించక పోవడంతో ప్రజా వ్యతిరేకత ఏర్పడుతుందన్నారు. అధికారాన్ని తన సొంతానికి వినియోగించుకుని ఆస్తులు పెంచుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ ఉద్యమ ఆకాంక్షను వదిలిపెట్టి స్వలాభం కోసం పాటు పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో విద్యారంగం కుప్పకూలి పోతుందన్నారు. పరీక్ష పత్రాల వ్యాపారంచేసి విద్యార్థులు జీవితాలతో ఆలటు ఆడుకున్నారని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వడ్ల కొనుగోలు కేంద్రాలలో దోపిడి జరుగుతుందని అన్నారు. రాష్ట్రం గుప్పెడు మంది చేతుల్లో బందీ అయ్యిందని, వారి నుంచి విముక్తి పొందేందుకు బచావో తెలంగాణ కార్యక్రమం చేపట్టామన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను కాపాడుకోవాలంటే కేసీఆర్ పాలనకు చరమ గీతం పాడాలన్నారు. సింగరేణి ప్రైవేటీకరణలో రాష్ట్ర ప్రభుత్వం పాత్ర సింగరేణి సంస్థ ప్రైవేటీకరణలో రాష్ట్ర ప్రభుత్వం పాత్ర ఉందని కోదండరా ఆరోపించారు. సింగరేణిలో రాజకీయ జోక్యం మితిమీరి పోయిందన్నారు. దీంతో వారి అవసరాలకోసం సింగరేణి సంస్థను వాడుకుంటున్నారని అన్నారు. సింగరేణి మనుగడకు ముప్పు వాటిల్లుతుందని, ఇప్పటికే కాంట్రాక్ కార్మికుల సంఖ్య పెరిగి, సింగరేణి కార్మికుల సంఖ్య తగ్గిందన్నారు. దీంతో సింగరేణి సొమ్ము కాంట్రాక్టర్ల పాలవుతుందని అన్నారు. భూపాలపల్లి ఏరియాలో 40 మంది కార్మికులను డిస్మిస్ చేశారని వారిని తిరిగి విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు రత్నం కిరణ్, సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామరగట్టయ్య, నాయకులు డాక్టర్ విజయకుమార్, అంబాల రమేష్, పుల్ల ప్రతాప్, షేక్ జావిద్, వెలిశాల రాజేష్, నామల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి సమస్యలు పరిష్కరించాలి

జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్

నవతెలంగాణ - ములుగు



క్షేత్ర స్థాయిలోని కార్యకర్తల సమస్యలకు పరిష్కార కేంద్రాలుగా ఆత్మీయ సమ్మేళనాలు జరుగాలని ములుగు జడ్పీ చైర్మన్, ములుగు జిల్లా అధ్యక్షుడు కుసుమ జగదీశ్వర్ అన్నారు. ఆదివారం ములుగు జడ్పీ కార్యాలయంలోని ఆయన సమావేశ మందిరంలో తాడ్వాయి మండల ముఖ్య నాయకులతో కుసుమ జగదీశ్వర్ ఆత్మీయ సమ్మేళనాలకు సంబంధించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ములుగు నియోజక వర్గంలో ఆత్మీయ సమ్మేళనాలు గతంలో జరుగడంలో జాప్యం జరిగిందని అతి త్వరలో నియోజక వర్గంలో పూర్తి స్థాయిలో ఆత్మీయ సమ్మేళనాలను ప్రతి గ్రామ శాఖలో ప్రతి కార్యకర్తను భాగస్వాములను చేస్తూ నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సమ్మే ళనాలలో క్షేత్ర స్థాయిలోని ప్రతి కార్యకర్త మనోగతం తెలుసుకోవడం కోసమే ముఖ్య ఉద్దేశ్యంగా ఈ ఆత్మీయ సమ్మేళనాలు జరుగాలని జిల్లాలోని అన్ని మండలాలలోని అన్ని గ్రామ శాఖలలో ఈ ఆత్మీయ సమ్మేళనాలు పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. రాను న్న రోజులలో జిల్లాలోని ప్రతి కార్యకర్తకు ప్రభుత్వం తరపున ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలలో ప్రథమ ప్రాధాన్యం ఉంటుందని, రానున్న రోజులలో అసెంబ్లీ స్థానం గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుల్లా కషి చేయాలని అన్నారు. త్వరలో అర్హులైన ప్రతి కార్యకర్తకు దళిత బంధు అందే విధంగా అధిష్టానం వ్యూహ రచన చేస్తుందని కార్యకర్తలు ఎవ్వరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, పార్టీ శ్రేయస్సుకు శక్తి వంచన లేకుండా కషి చేసే అర్హులైన ప్రతి కార్యకర్తకు గహలక్ష్మీ పథకంలో కూడా లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ములుగు, ఏటూరునాగారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్, దండుగుల మల్లయ్య, జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి , జడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలీయాబి, బీరెల్లి సర్పంచ్ గాదె చంద్రం, తాడ్వాయి ఎంపిపి వాణిశ్రీ , బండారి చంద్రయ్య, మధుసుధన్ రెడ్డి , దిడ్డి మోహన్ రావు, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు పరీక్ష రద్దు చేయాలి : సీఐటీయూ

సిఐటియు నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి



ఆశ వర్కర్లకు పరీక్ష రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ సాయిలు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరు రమేష్ ,తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టు కొండ లక్ష్మి డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జరిగిన సమావేశానికి ఖ్యాతం లక్ష్మి అధ్యక్షత వహించగా వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. ఆశా వర్కర్లు 18 సంవత్సరాల నుండి ఆశ వర్కర్ గా పనిచేస్తున్నారన్నారు. ఇన్ని సంవత్సరాల నుండి లేనిది ఇప్పుడు ఆశలకు పరీక్ష పెట్టాలని 50 శాతం మార్క్స్ రాకపోతే ఆశగా పనికి రారు అని తీసేస్తామని ప్రభుత్వం బెదిరించడం సరైంది కాదన్నారు. ఆశాలకు పరీక్షను నురద్దు చేయాలని ఆశలకిస్తున్న పారితోష్కాలను 18 వేలకు పెంచాలన్నారు. ఫిక్స్ వేతనం నిర్ణయం చేయాలని ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మే 22న ఆశాల సమస్యల పైన పి.హెచ్.సి మెడికల్ అధికారులకు వినతి పత్రం మే 29న డి ఎం అండ్ హెచ్ ఓ మరియు కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలన్నారు. జూన్ 5న ఆశా డే సమావేశాల సందర్భంగా పిహెచ్‌సి కార్యాలయం ముందు జూన్ 12న కలెక్టర్ ఆఫీసుల ముందు ధర్నాలు చేయడం జరుగుతుందని తెలిపారు. కావున జిల్లాలోని ఆశలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకు లు కోశాధికారి రెడ్డక్క, సరిత, సారక్క, శైలజ, రాజేశ్వరి రెడ్డి, జయప్రద, రాధిక , రమ తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రధాన మంత్రిగా రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని టిపిసిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గండ్ర సత్యనారాయణరావు ఇతర ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించి, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రావు మాట్లాడుతూ..ఇందిరా గాంధీ కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజల సేవకే అంకితమైందన్నారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నపుడు అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివద్ధి పథంలో నడిపించాడని కొనియాడారు. తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కూడా రాజీవ్ గాంధీ సతీమణి సోనియాగాంధీ ఇవ్వడం వల్లే సాధ్యమైందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, ఐఎన్‌టీయుసి నాయకులు పసునూటి రాజేందర్, జోగ బుచ్చయ్య, కౌన్సిలర్ శ్రీను, అంబాల శ్రీను, తోట సంతోష్, పానుగంటి శ్రీను, గురిజాల రవి, సహదేవ్, రంజిత్, చరణ్, కిషోర్, మహేష్, రమేష్, తిరుపతి, రాజేష్, సుభాష్ ఉన్నారు.



జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపుపై ఎమ్మెల్యే సానుకూల స్పందన

టీయూడబ్ల్యూజేహెచ్ 143 కృతజ్ఞతలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని శనివారం సాయంత్రం టియూడబ్ల్యూజే హెచ్ 143 సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.బ వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అర్హులైన వారికి తప్పకుండా ఇంటి స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఇదే విషయంపై ఆదివారం ఎమ్మెల్యే గండ్ర నిర్వహించిన ప్రెస్ మీట్ లో టీయూడబ్ల్యూజే హెచ్‌వన్ ఫోర్ త్రీ వినతిపై స్పందించారు. జర్నలిస్టుల ఎప్పటినుంచో ఉన్న ఇండ్ల స్థలాల సమస్యను త్వరతగతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.దీనిపై స్థలాన్వేషణ జరుగుతుందని స్పష్టం చేశారు. కొత్తగా చేరిన వారికి కూడా ఇళ్లస్థలాలు ఇవ్వడంతోపాటు డబుల్ బెడ్ రూమ్ విషయంలో కూడా కేటాయిస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఇళ్లస్థలాల సమస్యలు పరిష్కరించి కార్యచరణ మొదలు పెడుతున్నామని హామీ ఇవ్వడంపై టియూడబ్ల్యూహెచ్ 143 జిల్లా కమిటీ ఎమ్మెల్యేకు కతజ్ఞతలు తెలిపింది.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు వంశీకష్ణ, కోశాధికారి మంతెన సమ్మయ్య , టెంజు జిల్లా అధ్యక్షుడు అంబాల సంపత్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న జర్నలిస్టుల కల కొద్దిరోజుల్లోనే నెరవేరనుందని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో తప్పక ఇండ్ల సమస్య పరిష్కారమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు రంజిత్,రాజు, పధ్వీరాజ్ ,చిరంజీవి, వెంకటస్వామి, కడపక రవి, వెంకన్న, సతీష్, సత్యనారయణ,రాంబాబు, మధు,శ్రీనివాస్, ఇమ్రాన్, పవన్, రాజశేఖర్, భాస్కర్, సజన్ తదితరులు పాల్గొన్నారు.



ఆత్మ రక్షణకు కరాటే దోహద పడుతుంది

ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్‌రావు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమ కొండ లోని సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్లో ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం విజేందర్ పటేల్, టి విశ్వనాథ్ నాయుడు ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కరాటే మాస్టర్లకు ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆల్ మార్షల్ ఆర్ట్స్ రిఫరీ, జడ్జిల సదస్సు నిర్వహించారు. ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పెరుకారి శ్రీధర్ రావు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించి మాట్లాడారు. ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని అన్నారు. ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ సెమినార్ కు చీఫ్ జడ్జిగా తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ కరాటే రెఫరీ కమిషన్ ఛైర్మన్ కియోషి, ఎమ్‌డి. జహంగీర్ హాజరై దాదాపు 200 మంది కరాటే మాస్టర్‌లకు అంతర్జాతీయ స్థాయిలో ఉన్న కరాటే నియమ నిబంధనలు, కరాటేలో ఉన్న మెళకువలను నేర్పించి సర్టిఫికెట్లను అందజేసినారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్స్ స్కూల్ ఛైర్మన్ గోపు.జోజిరెడ్డి, డైరెక్టర్ గోపు సునీతారెడ్డి, సీనియర్ కరాటే మాస్టర్లు ఐ.రామ్మోహన్, ఎం.డి.సలీం, ఎస్.భరత్, ఎం.డి.అన్వర్, బి.సంతోష్, హన్మకొండ బార్ అసోసియేషన్ ఈసీ మెంబర్లు బి.అనిల్, ఎస్. రమేష్, కరాటే విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సంద బాబుకు మొగుళ్ళ భద్రయ్య పరామర్శ

నవతెలంగాణ - ములుగు



ప్రముఖ రచయిత, సామాజిక ఉద్యమకారులు, సీనియర్ జర్నలిస్టు సంద బాబు తల్లి వారం రోజుల క్రితం చనిపోగా, ఇప్పుడు అతని ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. దీంతో జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షు లు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదివారం అతన్ని పరామర్శించారు. మాత పిత వెల్ఫేర్ సొసైటీని స్థాపించి తన జీవితమంతా సామాజిక సేవకే అంకితం చేసిన సంద బాబు పరిస్థితి పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటాపూర్ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఒంటరి వితంతువుల కోసం, దివ్యాంగుల కోసం, అనాథ పిల్లల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించిన సంద బాబు అనారోగ్య పరిస్థితికి చలించిపోయారు. ఇలాంటి సందర్భంలో ధైర్యంగా కుటుంబసభ్యులను ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఏలకంటి రాజు, ములుగు జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు ప్రవీణ్, జిల్లా సంయుక్త కార్యదర్శి అక్కపెల్లి అరవింద్, వెంకటాపూర్ మండల అధ్యక్షులు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

దోమల మందు పిచికారి చేసిన సర్పంచ్



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రామ సర్పంచ్ చిట్ల స్వరూపరాణి, భూపాల్ రెడ్డి స్వయంగా స్ప్రే పంపుతో మురికి కాల్వలపై దోమల మందు పిచికారి చేశారు. క్లీన్ అండ్ గ్రీన్ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో గ్రామంలో ప్రతీవాడలలో పారిశుద్ధ్యం పనులు ముమ్మరంగా పూర్తి చేసి వీధుల్లో మురికి కాలువలపై బ్లీచింగ్ పౌడర్ చల్లారు. మురికి కాల్వలపై బ్లీచింగ్, దోమల మందు స్ప్రే చేయించడం జరిగింది. ఐక్యచింతల్, అంబేద్కర్ నుండి దర్గా వరకు కుమ్మరి వార్డు నుండి రంగు యాదగిరి ఇంటి వరకు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ రెడ్డి, కారొబార్ కృష్ణ స్వామి, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్ జలగం లక్ష్మీ



నవతెలంగాణ-పెద్దవంగర

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చిన్నవంగర సర్పంచ్ జలగం లక్ష్మి అన్నారు. ఆదివారం గ్రామంలో డాక్టర్ రాజేశ్వరి సహకారంతో నిర్మల హాస్పిటల్ తొర్రూరు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి సర్పంచ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. గర్భిణి బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఏదైనా అనారోగ్య సమస్యలు వస్తే వెంటనే డాక్టర్‌ని సంప్రదించి, వైద్య చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుతోందని చెప్పారు. అనంతరం డాక్టర్ రాజేశ్వరిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జలగం శేఖర్, వీరస్వామి పాల్గొన్నారు.

పెన్షన్ సౌకర్యం కల్పించాలి

మాజీ ప్రజా ప్రతినిధుల సంఘం మండల కన్వీనర్ చిట్యాల రామచంద్రం



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

స్థానిక సంస్థల మాజీ ప్రజా ప్రతినిధులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రజా ప్రతినిధుల సంఘం మండల కన్వీనర్ చిట్యాల రామచంద్రం అన్నారు.మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఆదివారం ప్రజా ప్రతినిధుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులుగా ఎన్నికై ఐదు సంవత్సరాల కాల పరిమితికి గ్రామంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించిన ప్రజా ప్రతినిధులకు ఎన్నికైన కాలపరిమితి తర్వాత కనీస గుర్తింపు లేకుండా పోతుందని విచారం వ్యక్తం చేశారు. గత 30 సంవత్సరాల నుండి ఉన్నత విద్య పూర్తి చేసిన వారు కూడా ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన సందర్భాలు ఉన్నాయన్నారు. ప్రజాసేవ చేయాలని ఆసక్తితో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు పదవీకాలం అనంతరం వారి ఆలోచన విధానం అగమ్యగోచరంగా తయారైందన్నారు. ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన తరువాత ఎటువంటి వృత్తి చేపట్టక ఏ రంగంలోరాణించలేక పోతున్నారని పేర్కొన్నారు. పార్లమెంటరీ విధానంలోనే ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ లాంటి పదవులకు ఎన్నికైన వారికి పదవీకాలంలో ప్రభుత్వం సౌకర్యాలు కల్పించి,పదవీకాలం తర్వాత పెన్షన్ ఇచ్చినట్లే స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు కూడా పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పార్లమెంటరీ విధానంలో గెలుపొందిన స్థానిక సంస్థలైన సర్పంచ్, ఎంపీటీసీ మున్సిపాలిటీ సంస్థలో ప్రజాప్రతినిధులుగా పనిచేసిన వారందరినీ ప్రభుత్వం గుర్తించి వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కారు పోతుల శ్రీనివాస్, భూమా రంగయ్య పసలాది వెంకటేష్, మాసంపల్లి నాగయ్య వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గాలిదుమారంకు దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించిన మేయర్

నవతెలంగాణ-మట్టెవాడ

ఈదురు గాలుల బీభత్సం వల్లనష్టం వాటిల్లిన గ్రేటర్ వరంగల్‌లోని పలు ప్రాంతలను నగర మేయర్ గుండు సుధారాణి శనివారం సందర్శించి బాధితులను ఓదార్చారు. శనివారం రాత్రి వీచిన బలమైన ఇదురుగాలులకు ఇంటి పై కప్పు రేకులు ఎగిరిపోయి తీవ్రంగా నష్టపోయిన బాధితుల వివరాలను మేయర్ ఆదివారం తెలుసుకున్నారు. గ్రేటర్ వరంగల్‌లోని చింతల్ డివిజన్లో ఈదురు గాలుల వల్ల నష్టం వాటిల్లిన జేబీ నగర్, ఆర్ఎస్ నగర్, చింతల్ ప్రాంతాల్లో పర్యటించి సుమారుగా 100 గృహాల పైకప్పులు గాలికి ఎగిరిపోగా వాటిని పరిశీలించి బాధితులను మేయర్ పరామర్శించారు. పరిస్థితిని గమనించిన ఆమె వరంగల్ జిల్లా కలెక్టర్‌కు చరవాణిలో నష్టపోయిన బాధితుల పరిస్థితిని తెలియజేశారు. గ్రేటర్ వరంగల్‌లోని కాశిబుగ్గ, ఖిలా వరంగల్, ఓసిటి, చింతల్ మైసమ్మ గుడి వద్ద విద్యుత్ స్తంభాలు, చెట్లు పడిపోగా వెంటనే డిఆర్ఎఫ్ టీంల ద్వారా చక్కదిద్దే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు నిమిషాల బీభత్స గాలివానకు వందల ఇల్లులు దెబ్బ తిన్నాయని ఇది చాలా బాధాకరమన్నారు. బాధితులకు కార్పొరేషన్ ఆదుకుంటుందన్నారు. జిడబ్ల్యుఎంసిలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్‌కు వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడం జరుగుతున్నదన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు కాల్స్‌ను సేకరించి తక్షణమే పరిష్కరించాలని మేయర్ ఆదేశించారు. బాధితులకు టిఫిన్ సాయంత్రం భోజనం సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఉప మేయర్ రిజ్వానా షమీం మసూద్, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్ ఇంతియాజ్, నరేష్ పాల్గొన్నారు.

ఈ నెల 31 వరకే వడ్ల కొనుగోలు కేంద్రాలు

సివిల్ సప్లై కమిషనర్ అనిల్ కుమార్



నవతెలంగాణ-బచ్చన్నపేట

కొనుగోలు కేంద్రాల్లోకి వచ్చిన ధాన్యాన్ని వర్షాకాలం సమీపిస్తుండడంతో ఈ నెల 31 వరకు ధాన్యాన్ని సేకరించి మిల్లులకు తరలించాలని సివిల్ సప్లై కమిషనర్ అనిల్ కుమార్ ఆదేశించారు. ఆదివారం మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రంలో ఆయన బచ్చన్నపేట మండలంలోని పలు కేంద్రాల్లో పర్యటించి కొనుగోలు కేంద్రాల పనితీరుపై పరిశీలించారు. పలు మిల్లుల్లో మిత్ర మిల్లులలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లోకి వచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా తెచ్చినప్పుడే ప్రభుత్వం నిర్ణయించిన ధర రైతులకు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారులు రోజా రాణి, డిపి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని కోట్తి మాటు తండా శివాని-కిషోర్, భద్రుతండా సరిత-రవి కుమార్‌ల వివాహ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట ఒడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు, జెడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, మండలాధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ నరసయ్య, సర్పంచ్‌లు భాష బోయిన ఐలయ్య, సుమన్, పద్మ అశోక్, రమేష్ ఉన్నారు.

35వ రోజుకు చేరిన సమ్మె



నవతెలంగాణ-గూడూరు

వీవోఏలు చేపట్టిన నిర్వధిక సమ్మె ఆదివారం నాటికి 35 రోజుకు చేరింది. తమ సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని గూడూరు మండల వివోఏలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల వీవోఏల యూనియన్ అధ్యక్షురాలు దారం శ్రీలత, కార్యదర్శి నాన్నబాల పురుషోత్తం, శారద, వసంత, సునీత, శారద, బాలు, మౌనిక, సుజాత, సుగుణ, సుధాకర్‌లు పాల్గొన్నారు.

పీవైఎల్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-గూడూరు

ఖమ్మం జిల్లా కేంద్రంలో జూన్ మాసంలో ఐదు ఆరవ తేదీలలో ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లు గూడూరు మండల కేంద్రంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం గూడూరు మండల కమిటీ సభ్యుడు కర్ణాకర్ మాట్లాడుతూ నేడు బూర్జువా పాలకవర్గ పార్టీలు అనుసరిస్తున్న దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. 2023 జూన్ 5,6 తేదీలలో ఖమ్మంలో జరుగు ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ తెలంగాణ రాష్ట్ర2వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కోటెం అచ్చన్న, కాడబోయిన నరసయ్య, అడ్డూరి వెంకన్న, బుర్కా బుచ్చి రాములు, శ్రీశైలం, పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి గజ్జి సోమన్న, దేవేం దర్, ప్రభాకర్, చేరాలు, పసునూరి రాజమల్లు, రామచంద్రు, కల్తీ వెంకన్న, సదానందం, యాదగిరి, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రవాణా తునికి దుంగల పట్టివేత



నవతెలంగాణ-గూడూరు

గూడూరు అటవీ శాఖ కాల్లాయి సెక్షన్ పరిధిలోని దొరవారి తిమ్మాపురం గ్రామ సమీపం నుండి మోట్ల తిమ్మాపురం హాచ్ టవర్ రోడ్డున ట్రాక్టర్ సహకారంతో తునికి దొంగలను తరలిస్తున్న క్రమంలో గూడూరు అటవీశాఖ అధికారి బి.సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టుకోవడం జరిగింది. తునికి దొంగల విలువ 62,000 అంచనా వేశారు. ట్రాక్టర్ డ్రైవర్ కార్లయ గ్రామానికి చెందిన పిడబోయిన సూర్య ప్రకాష్, దొరవారి తిమ్మాపురం గ్రామానికి చెందిన పిడబోయిన రజిని కుమార్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టివేత కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కార్తీక్, ఎఫ్‌బీవో శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యేలు



నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని పెద్దముప్పారం, ఆగపేట, నిదానపురం, గ్రామాల్లో ఆదివారం మహబూబాబాద్ ఎంపి కవిత, డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం పెద్ద ముప్పారం గ్రామంలో గత రెండు సంవత్సరాలలో సుమారు 30 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, ఓపెన్ జిమ్, పెద్ద ముప్పారం నుండి కరకాల బీటి రోడ్డు, ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్, గ్రంథాలయంతో పాటు కుల సంఘ భవనాలు, సిసి రోడ్లు మొదలగు అభివృద్ధి పనులను ప్రారంభించారు. డోర్నకల్ శాసనసభ్యులు డి.ఎస్ రెడ్యా నాయక్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో పెద్దముప్పారం గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామన్నారు. రాష్ట్రంలో ప్రజల్ని ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్ నాయకులకు మాత్రమే ఉందన్నారు. పెద్దముప్పారం గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ దందా హంగు ఆర్భాటాలతో జరిగిన పలు అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెద్దముప్పారం గ్రామంలోని విప్పలగడ్డ(విప్లవ వాడ) బజారులో డబ్బులు ఇస్తేనే డబల్ బెడ్ రూమ్ ఇల్లు పనులు జరుగుతాయని బాధ్యులైన మహిళలు ముత్యం రమ, సోమక్క, పీ.వీరమ్మ ఎమ్మెల్యేను వేడుకున్నారు. కానీ ఏమీ పట్టనట్టు ఎమ్మెల్యే వెళ్లారు. ఒక్కొక్కరి దగ్గర సుమారు లక్ష నుండి రెండు లక్షల వరకు డబ్బులు వసూలు చేసి ఇప్పటివరకు ఇల్లు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ, డబ్బులు ఎక్కువ ఇచ్చిన వాళ్లకే డబుల్ బెడ్ రూమ్ పూర్తిస్థాయిలో నిర్మిస్తామని చెప్తూ డబ్బులు లేని అర్హులైన నిరుపేద కుటుంబాలకు అన్యాయం చేస్తూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూమ్ పథకాన్ని పూర్తిగా నీరుగారుస్తూ, అనర్హులైన ధనికులైన వారికి డబ్బులు ఉంటేనే డబుల్ బెడ్ రూమ్ అంటూ వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ ఆగడాలకు అడ్డు లేకుండా, ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఇష్టం వచ్చినంత ధనం దండుకుంటూ అర్హులైన పేదవారికి అన్యాయం చేస్తున్న పట్టించుకోని ప్రజాప్రతినిధుల తీరుపై బాధితులైన గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. ఇకనైనా మాకు న్యాయం చేయాలని అర్హులైన పేదవారందరికీ డబుల్ బెడ్ రూములు పూర్తిస్థాయిలో నిర్మించాలని వారు కోరుతున్నారు. అనంతరం ఆగపేట గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి గ్రామ సర్పంచికి ఆహ్వానం లేదని సర్పంచ్ సంధ్య ఎమ్మెల్యే ముందు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, జిల్లా వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ మల్లారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధర్మారపు వేణు, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు పెండ్యాల నరేష్, మండల నాయకులు డి.వెంకటేశ్వర్లు, తహసిల్దార్ శివాని, ఎంపీడీవో విజయలక్ష్మి ఎంపీ ఓ అప్సర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ షాక్‌తో పశుగ్రాసం దగ్ధం

ప్రభుత్వం ఆదుకోవాలి బాధితుడు బానోతు వెంకన్న

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని సౌల తండా గ్రామపంచాయతీ పరిధిలో మూడు గుట్టల తండా గ్రామానికి చెందిన రైతు వెంకన్నకు చెందిన సుమారు 400 మోపుల గడ్డివాము విద్యుత్ షాక్‌తో పూర్తిగా దగ్ధమైందని నన్ను ప్రభుత్వమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. బాధితుడు బానోతు వెంకన్న మాట్లాడుతూ నేను మూడున్నర పొలాన్ని కౌలుతీసుకొని పంట పండించిండం జరగిందని, అట్టి పొలంలో వచ్చినటువంటి గడ్డిమోపులను గడ్డి వాముగా పేర్చి ఉంచానని అన్నారు. ఈ క్రమంలో విద్యుత్ షాక్ రావడంతో నాకు ఉండబడిన సుమారు 400 మోపుల గడ్డి వాము పూర్తిస్థాయిలో దగ్ధమైందని ఇప్పుడు నాకు ఉండబడిన వ్యవసాయ ఎడ్లు తినడానికి పశుగ్రాసం లేక అల్లాడి మృతిచెందే ప్రమాదం నెలకొందని అన్నారు. సుమారు 80 వేల రూపాయల నష్టం వాటిలిందని నన్ను ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు. మహబూబాద్ చెందిన ఫైర్ ఇంజన్ సహకారంతో మంటలను నెల్లికుదురు పోలీసుల సహకారంతో ప్రజల సహకారంతో మంటలు ఎంత ఆపాలని ప్రయత్నించినప్పటికీ ఆగకపోవడంతో పూర్తిస్థాయిలో దగ్ధమై నష్టం వాటిల్లిందన్నారు.ప్రజాప్రతినిధులు అధికారులు ప్రభుత్వం సహకారం అందించాలని రైతు, సర్పంచ్ ధారంసోత్ మాంగ్య నాయక్ కోరుతున్నారు.

పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు యాదవ రెడ్డి



నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు ఎదెళ్ల యాదవ రెడ్డి అన్నారు. మండలంలోని రతిరాం తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కిషన్ నాయక్ ఇటీవల బైక్ యాక్సిడెంట్‌తో గాయాలు కాగా ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు అధైర్యపడ వద్దని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గొల్లపల్లి ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ గంజి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ కేంద్ర మంత్రి పరామర్శ...



మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన గోరంట్ల భద్రయ్య ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని సందర్శించి పరామర్శించినట్లు కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ తెలిపారు. మండలంలోని రావిరాల గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మృతి తీరనిలోటన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు అన్ని రకాలుగా తనవంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏదల్ల యాదవరెడ్డి, మాజీ జడ్పీటీసీ హెచ్. వెంకటేశ్వర్లు, మండలాధ్యక్షుడు భైరు అశోక్ గౌడ్,ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు వరిపెల్లి పూర్ణచందర్, నాయకులు ప్రభాకర్ గౌడ్,శ్రీరామగిరి మాజీ ఉప సర్పంచ్ గంజి గోవర్ధన్, బండపల్లి కృష్ణ,గూగులోత్ రవి నాయక్ పాల్గొన్నారు.

బిళ్ళ తిరుపతిరెడ్డికి మాతృ వియోగం



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సీపీఐ జిల్లా నాయకులు బిళ్ళ తిరుపతిరెడ్డి తల్లి బిళ్ళ యశోదమ్మ (85) శనివారం రాత్రి అకాల మరణం చెందారు.ఈ సందర్భంగా సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగారపు రమేష్ బిళ్ళ తిరుపతిరెడ్డిని పరామర్శించారు.వారి తల్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న,మండల అధ్యక్షుడు బస్వ రామచంద్రు, నాయకులు గనగాని ఉప్పలయ్య, రైతు సంఘం మండల అధ్యక్షుడు పయ్యావుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

అకాల వర్షాల వల్ల నష్టపోయిన బాధిత కుటుంబాలకు ఆదివారం బీజేవైఎం వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోదాసి చిన్న నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. 16వ డివిజన్ పరిధిలోని గరీబ్ నగర్, కీర్తి నగర్ కాలనీలలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆదివారంపార్టీ శ్రేణులతో కలిసి గోదాసి చిన్న పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం కురిసిన అకాల వర్షం, గాలుల వలన పేదల ఇల్లు కోరడంతో పాటు కొంతమందికి గాయాలు కావడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా గ్రేటర్ వరంగల్ మున్సిపల్, రెవెన్యూ అధికారులు స్పందించి బాధిత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోదాసి పీరేశం, గుల్లపల్లి గిరిధర్, గడ్డికొప్పుల యాకేష్, శివరాత్రి శేఖర్, తిరుమలేష్, జంపన్న నిశాంత్, హర్ష తిరుపతి, శ్రీధర్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



మండలంలో జెడ్పీ చైర్మన్ కోరం సుడిగాలి పర్యటన



నవతెలంగాణ-బయ్యారం

మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య ఆదివారం మండలంలో విస్తృతంగా పర్యటించి పలు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులకు నూతన వస్త్రాలు అందజేశారు. మండలంలోని సంతూలాల్ పోడు తండాకు చెందిన కంకటి భవిత ఓణీల వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. మండలానికి చెందిన న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు గౌనిఐలయ్య పిచ్చమ్మ దంపతుల కుమారుని వివాహ వేడుకకు హాజరై నూతన వస్త్రాలు అందజేసి, రవితేజ-కృష్ణవేణి దంపతులను ఆశీర్వదించారు.మండలంలోని సత్యనారాయణపురం గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల నాయకులు పెద్దినేని వెంకటేశ్వర్లు ఇంట నిర్వహించిన దైవ కార్యక్రమంలో పాల్గొని, కొద్దిసేపు మండల నాయకులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పోలేబోయిన వెంకటేశ్వర్లు, రమణ, నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, పగడాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో అత్యుత్తమ ఫలితాలు

ప్రిన్సిపాల్ పూర్ణం భూపాల్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో 10వ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ పూర్ణం భూపాల్ రెడ్డి తెలిపారు. ప్రతిఏటా తమ పాఠశాల విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాలలో కేజీ నుంచి ఎస్ఎస్‌సీ విద్యార్థులకు అత్యుత్తమ నాణ్యమైన బోధన ఆంగ్ల మధ్యంలో అందిస్తున్నట్లు, విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, విజ్ఞానం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపించి వారిని సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులకు ప్రత్యేకంగా గృహవాతావరణంలో విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అపార అనుభవం కలిగిన శిక్షణ పొందిన విద్యావంతులు అయిన ఉపాధ్యాయ బృందంతో ఉపాధ్యాయులకు పాఠ్యాంశాలు బోధిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలకు చెందిన ఆర్.రాహుల్ 8.8, బి.అనిల్ 8.8 గ్రేడ్ సాధించి అగ్రస్థానంలో నిలిచినట్లు తెలిపారు, తమ పాఠశాలలో ఎస్ఎస్‌సీ 36 మంది విద్యార్థులు పరీక్షలు రాసి అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. విద్యారంగంలో మరిన్ని విజయాలు సాధించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు తమకు సంపూర్ణ సహాయ సహకారాలు మద్దతు అందించాలని విజ్ఞప్తి చేశారు.

బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి



నవతెలంగాణ-కాశిబుగ్గ

శనివారం రాత్రి కురిసిన అకాల వర్షం, గాలి వలన ఇండ్లు కూలిపోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం 19వ డివిజన్ గాంధీనగర్‌తో పాటు పలు ప్రాంతాలలో కూలిన ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మేకల రవి మాట్లాడుతూ అకాల వర్షాలు, ఈదురు గాలుల వలన పేదలు గూడు లేకుండా అయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా ఆరుగాలం కష్టపడి చేతికి వచ్చిన పంట నీటి పాలు కావడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితి ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇస్తానన్న ఎకరాకు పదివేలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు అశోక్, యాకూబ్, ప్రభాకర్, రామా, విమల, తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడవద్దు అండగా ఉంటాం : ఎమ్మెల్యే నన్నపనేని



నవతెలంగాణ-మట్టెవాడ

శనివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం వలన వరంగల్ తూర్పు నియోజకవర్గంలో చాలా ఇండ్లు ధ్వంస అయ్యి పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. బలంగా వేచిన ఈదురు గాలులకు ఇంటి పైకప్పులు ఎగిరిపోవడంతో కురిసిన వర్షానికి నిత్యవసర వస్తువులు తడిసి బాధితులు ఇబ్బందు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న వరంగల్ తూర్పు ఎమ్మెల్యే హుటాహుటిన 36వ డివిజన్ ఆర్.ఎస్ నగర్, జ్యోతి బాస్ నగర్‌తో పాటు ఇతర కాలనిలలో ధ్వంసమైన ఇండ్లని, గాయాలైన ప్రజలను ప్రతి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారికి తన వ్యక్తిగతంగా సాయం అందించారు.ఎవ్వరు అధైర్య పడవద్దని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకస్మాత్తుగా వేచిన ఈదురు గాలులతో కూడిన వర్షం వల్ల సుమారు రెండుకోట్ల ఆస్తినష్టం జరిగిందని ఒక్కొక్కరి ఇండ్లలోకి వెళితే హృదయంచలించిపోతుందన్నారు. ఉండడానికి లేకుండా ఇంటి పై కప్పులు పూర్తిగా ధ్వంసమైయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. తన వ్యక్తిగతంగా ఇప్పటికి సుమారు 200వందల మందికి సాయం అందించామని ప్రభుత్వం నుండి కూడా సాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, బిఆర్ఎస్ నాయకులు మర్రి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు, రమేష్, అనిల్ తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో మొక్కజొన్న పంట దగ్ధం



నవతెలంగాణ-పర్వతగిరి

విద్యుత్ షాక్ సర్క్యూట్ కారణంగా సంభవించిన అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న చేను దగ్ధమైన ఘటన మండలంలోని చింతనెక్కొండలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం రైతు వీరారపు పిచ్చిరెడ్డి వ్యవసాయ భూమిలో మొక్కజొన్న సాగు చేసాడు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం వీచిన గాలి దుమారానికి విద్యుత్ తీగలు గాలితో ఒకదానికొకటి తాకి మంటలు చెలరేగి మొక్కజొన్న పంటలో పడడంతో పంట మొత్తం బూడిదై పోయిందని, రూ. లక్షన్నర ఆస్తినష్టం సంభవించిందని రైతు ఆవేదన చెందారు. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించాలని బాధితుడు కోరారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

ఎస్సై రాణా ప్రతాప్



నవతెలంగాణ-గూడూరు

నకిలీ విత్తనాలు విక్రయించి నట్లయితే ఉంటాయని ఎస్ఐ రానా ప్రతాప్ అన్నారు. గూడూరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ఫెర్టిలైజర్ షాపుల నిర్వహిస్తున్న యజమానులకు గూడూరు ఎస్సై రాణా ప్రతాప్ ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చారు. రాబోయే సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని, ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మి నట్లయితే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని, లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. ఇతర ప్రాంతాల నుండి గ్రామాలకు వచ్చి ఎవరైనా విత్తనాలు విక్రయించినట్లయితే సమాచారం అందించాలని సూచించారు.ఎవరిని కూడా ఉపేక్షించే లేదని, రైతులందరికీ నాణ్యమైన విత్తనాలు విక్రయించి రైతు అభ్యున్నతికి తోడ్పడాలని సూచించారు.

కోనోకార్పస్ మొక్కలపై నిర్లక్ష్యం ఎలా..?



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని ప్రధాన రహదారుల వెంట పలు ప్రైవేటు పాఠశాలల్లో ఏపుగా పెరిగి చూడడానికి అందంగా కనిపించే కోనోకార్పస్ మొక్కలు వాటి నుండి విడుదలయ్యే విషవాయువులను పీల్చడం వల్ల ప్రజలు అనారోగ్యం భారిన పడే ప్రమాదం ఉంది. కోనోకార్పస్ మొక్కలను తొలగించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడం సరికాదని మండల ప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కోనుకార్పస్ మొక్కలు పెంపకం వలన ప్రజల ప్రాణాలకు నష్టవాటిల్లే ప్రమాదం ఉందని తెలిసిన కూడా మొక్కలను తొలగించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. గ్రామీణ పట్టణ కేంద్రాలలో కోనోకార్పస్ మొక్కలను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆదేశాలు జారీ చేసిన నేటికి తొలగించకపోవడం విడ్డూరంగా ఉందని, వాటిని తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారుల వెంట పలు ప్రవేట్ పాఠశాలలో కోన్ కార్పస్ మొక్కలను ఏళ్ల గడిచిన సంబంధిత అధికారులు ప్రభుత్వ ఆదేశాలు తుంగలో తొక్కి ప్రజలు ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు మండల కేంద్రంలో కార్పస్ మొక్కలు ఎక్కడెక్కడ ఉన్నాయో గుర్తించి తక్షణమే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

జర్నలిస్టు సంక్షేమ నిధి కింద ఆర్థిక సహాయం



నవతెలంగాణ-లింగాలఘనపురం

జర్నలిస్టుల సంక్షేమ నిధి కింద ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు వెంకన్నకు రూ.50వేలు అందజేశారు. ఆదివారం మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని, అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి ఇళ్ళ స్థలాల కేటాయింపుతోపాటుగా డబుల్ బెడ్ రూం ఇళ్ళ మంజూరుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు, క్లబ్ ఉపాధ్యక్షులు జానకి రాములు, జనరల్ సెక్రెటరీ గిరి,ట్రెజరర్ కర్రే వీరయ్య, కార్యవర్గ సభ్యులు బొడ్డు రంజిత్, ఇటుకల బాలకృష్ణ, బర్ల శ్రీనివాస్, గాదె కిరణ్ కుమార్, శాడా పరుషరాములు, గట్టగల్ల రవి, మైదం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లిని కలిసిన రైస్ మిల్లర్లు



నవతెలంగాణ-జనగామ

ఇటీవల నూతనంగా ఎన్నికైన జనగామ రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం బాధ్యులు ఆదివారం జిల్లా కేంద్రంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి మిల్లర్లు మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం సభ్యుల సంక్షేమానికే కాకుండా, రైతుల సంక్షేమం కోసం,ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని మంత్రి మిల్లర్లకు ఈ సందర్భంగా సూచించారు. మంత్రిని కలిసిన వారిలో ఆ సంఘం అధ్యక్షుడు పజ్జూరి జయహరి, నాయకులుకానుగంటి ముత్తయ్య, మాశెట్టి అశోక్, దాస నర్సయ్య, సంతోష్, గాదె శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి, స్పీకర్



నవతెలంగాణ-జనగామ

సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశం కుమారుని వివాహ సందర్భంగా తన స్వగృహం అయిన ఓబుల్ కేశవపూర్‌లో నిర్వహించిన సత్యనారాయణ వ్రతం, విందు వేడుకల సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వధూవరులను వారు ఆశీర్వదించారు. వీరికి సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశం సాదరంగా స్వాగతం పలికారు.

రెండో విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

రెండో విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేసి నగదు బదిలీ ద్వారా పంపిణీ చేయాలని మే 22న మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ గొర్రెలుమేకల పెంపకందార్లసంఘం (జిఎంపిఎస్) జిల్లా సహాయ కార్యదర్శి నేతుల రాకేష్ గొల్లకురుమలకు పిలుపు నిచ్చారు. ఆదివారం మానుకోటలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాకేష్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమం మొదటి విడత పూర్తయినప్పటికీ గొల్లకురుమల కంటేఎక్కువ మధ్య దళారులే లబ్ధి పొందారని ఆయన అన్నారు.డిమాండ్ల సాధనకై మే 22న కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లి రాజు, బొల్లం గౌతమ్, భూతం సాయిరాం, ఎద్దు సాయి, బత్తుల సాయి, మేకల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి శ్రీనివాస్ పరామర్శ



నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన తండాల ఉపేంద్ర (55) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీమండల సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాస్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు కాసోజు సోమచారి, తండాల శ్రీకాంత్, గద్దల స్వామి తదితరులు ఉన్నారు.

రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు : సీఐ



నవతెలంగాణ-లింగాలఘనపురం

తరుగు, నాణ్యత పేరుతో ఇబ్బందులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ సంతోష కుమార్ హెచ్చరించారు. ఆదివారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో మణికంఠ రైస్ మిల్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ధ్యానం బస్తాలను వెంటనే దిసుకోవాలని మిల్లు యాజమాన్యం ఆదేశించారు. వీరి వెంట ఎస్ఐ ప్రవీణ్ సిబ్బంది ఉన్నారు.

నవతెలంగాణ
వరంగల్, జనగామ, మహబూబాబాద్
సోమవారం 22 మే 2023

నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా అధ్యక్షుడు

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలోని కోదండ రామచంద్ర స్వామి కళ్యాణ మండపంలో ఆదివారం మాజీ జడ్పీటీసీ, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య-పిచ్చమ్మ కుమారుడు రవితేజ-కృష్ణవేణి వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు భరత్ చంద్రా రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళి నాయక్, ఇల్లందు నియోజకవర్గ నాయకులు గుగులోత్ కిషన్ నాయక్, మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, సొసైటీ డైరెక్టర్ కేతమల్లు, నాయిని శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తగిర సత్యనారాయణ రెడ్డి, గౌరిశెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన పీడీ

నవతెలంగాణ-లింగాలగణపురం



ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిఆర్‌డిఓ ప్రాజెక్టు డైరెక్టర్ రామ్ రెడ్డి అడిషనల్ డైరెక్టర్ న్యూరిద్దిన్ ఆదివారం మండలంలోని నెల్లుట్ల పటేల్‌గూడెం, నవాబుపేట వడిచర్ల గ్రామాలలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పిడి రాంరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ రాబోతుందని త్వరగా కొనుగోలు పూర్తి చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలన్నారు. వాహనాల సమస్య ఉంటే రైతులను ట్రాక్టర్ల ద్వారా తరలించాలని రవాణాచార్జీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈనెల 25 వరకు కొనుగోలు పూర్తయి విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. వీరి వెంట ఐకెపి ఎపిఎం శంకరయ్య, సీసీలు శ్రీకాంత్, శ్రీమతి మహిళా సంఘాల మహిళలు తదితరులు ఉన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు






నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల కేంద్రంలో కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలేపాక నాగరాజు, చిదురాల వసంత రావు, వార్డు సభ్యులు పరాంకుశం, అన్నపూర్ణ, శ్రీహరి, తరాల సుధాకర్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, మాసాడి శ్రీనివాస్, తాజుద్దీన్, గుండు గోపాల్, పోతులరవి, బధ్యనాయక్, యార సాగర్, రాంబాబు,జల్లంపెల్లి శ్రీనివాస్, యాకూబ్ పాల్గొన్నారు.

చెన్నారావుపేట : రాజీవ్ గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ నాయకులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల ఉపాధ్యక్షుడు నన్నే బోయిన రమేష్ యాదవ్ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు హంస వీరేంద్రనాథ్,బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు ఆకుల అశోక్, నాయకులు జెపాల్ రెడ్డి, వనపర్తి చేరాలు, దొంతి బాబు,హంస బద్రయ్య, మోహన్ రెడ్డి, రవి, యువ నాయకులు లక్క విజేందర్, హంస నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : రాజీవ్ గాంధీ వర్ధంతి ఆదివారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, పూలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కత్తి స్వామి, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ, రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు యాకూబ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, పడమటి తండ సర్పంచ్ బాలు హస్సేని, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చంటిస్వామి, సిటీ యూత్ అధ్యక్షుడు మండల మల్లేష్, సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలమందల శ్రీను, సీనియర్ నాయకులు చంద్రమౌళి, కన్నె బోయిన వెంకన్న, నూనావత్ శ్రీకాంత్, ధరంసోత్ బాలు, హరి నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెక్కొండ : నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ సెంటర్లో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కీ అశోక్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు రెడ్లవాడ, గొట్లకుంట ఎంపీటీసీ మాలోత్ రవి నాయక్, కునుసోతు సరోజ శంకర్, ఓబిసి మండల అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్ నెక్కొండ మండల కాంగ్రెస్ నాయకులు కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కొల్లి సుబ్బారెడ్డి ఈదునూరి సాయికృష్ణ, మూసిన శ్రీనివాస, గంధం సుధాకర్, బండి శివ, అన్వర్, మెట్ల నరసింహారెడ్డి, బత్తుల సుబ్బారెడ్డి, నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మహిపాల్ రెడ్డి వరంగల్ ఎన్ఎస్ యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్, నెక్కొండ వార్డు సభ్యులు ఈదునూరి దిలీప్, యూత్ కాంగ్రెస్ నాయకుడు ఈదునూరి శివాజీ పాల్గొన్నారు.

పెద్దవంగర : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలు అమోఘమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం రాజీవ్‌గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి నాయకులు పూలమాల వేసి ఘనంగానివాళ్లు అర్పించారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ యువత రాజీవ్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రంగుమురళి గౌడ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాను, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, పట్టణ యూత్ అధ్యక్షుడు అనపురం వినోద్, తన్నీరు వేణు, ధరావత్ జనార్ధన్ నాయక్, మహేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : ఇటీవలే కర్ణాటకలో జరిగిన ఎన్నికల ఫలితాలను తెలంగాణలో పునరావృతం చేసేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంతో పాటు తొర్రూరులో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్‌తో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు కారుపోతుల శ్రీనివాస్, చిలువేరు పెంటయ్య, జిల్లా ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు జలగం కుమార్, జిల్లా ఎస్టి సెల్ నాయకులు భూక్య శ్రీనివాస్ రాథోడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుగ్గిళ్ల ఆదినారాయణ, అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు గాదేపాక భాస్కర్, లావుడ్యా భాస్కర్, భైకాని ఐలేష్ యాదవ్ బండిపెల్లి మనేమ్మ, ముత్తారం ఎంపిటిసి బొమ్మగాని మానసభాస్కర్, నియోజవర్గ యూత్ నాయకులు బైరు భార్గవ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, మండల నాయకులు నీరటి చంద్రయ్య, చిలువేరు సం పత్, దేవేందర్, తొర్రూరు సొసైటీ డైరెక్టర్ ముస్కు సుధాకర్ పాల్గొన్నారు.

లింగాలఘనపురం : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 32 వ వర్ధంతిని ఆదివారం మండలం నేలపోగుల గ్రామంలో ఎంపీటీసీ గుగ్గిల నర్సయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల ఎల్లమ్మ, వార్డు సభ్యులు గుగ్గిల యాకలక్ష్మి, అబ్బ సాయిలు, ఓబీసీ సెల్ సభ్యులు జోగురాజు, సీని యర్ నాయకులు మైల ఉప్పలయ్య, గుగ్గిళ్ళ సామెల్, గుగ్గిళ్ళ నాగేష్, గుగ్గిళ్ళ నాగరాజు, యూత్ నాయకులు ఆవుల హరీష్, తేరాల శ్రీకాంత్, ఆకులయాకన్న, గొల్లకొండ నాగరాజు, గుగ్గిళ్ళ సాగర్, గైని నవీన్, ఆకుల సాయి,సముద్రాల శ్రీధర్, మైల రాజు, పన్నీరు అరుణ్, కెమిడి భాస్కర్, గైని శ్రావణ్, గోగు భాస్కర్, సుమంత్, ప్రశాంత్, శ్రీధర్, సతీష్, సాయి, గణేష్, దుర్గాప్రసాద్, దయాకర్, రామ్, దుర్గాప్రసాద్, గ్రామపెద్దలు తేరాల యాదగిరి, అంబాల సత్తయ్య, సోముల ఉప్పలయ్య, సముద్రాల సోమశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే సుస్థిర పరిపాలన అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నూకల రాజేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని నగేష్, ప్రధాన కార్యదర్శి కిరణ్, యూ త్ మండల అధ్యక్షులు వెంకన్న, కిసాన్ రైతు మండల అధ్యక్షులు బిక్షపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్, శ్రీనివాస్, రాములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : రాజీవ్ గాంధీ 32 వ వర్ధంతి వేడుకలను ఆదివారం మండలంలోని గంధంపల్లి, కొత్తపేటలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కో-ఆర్డినేటర్, మాజీ మండల అధ్యక్షుడు వల్లమూడి సురేష్, జూలకంటి సీతారాం రెడ్డి, బొమ్మకంటి రాంబాబు, రామ్మూర్తి, గంగావత్ రవి, మాతంగి ఉపేందర్, వెంకటేశ్వర్లు, భద్రమ్మ, పద్మ, నన్ను రామయ్య కారంపొడి రాజు, సంతోష్, బొడ్డు శంకర్ పాల్గొన్నారు.

మండల కేంద్రంలో వేడుకలు...

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 32 వ వర్ధంతిని బయ్యారం బస్టాండ్ సెంటర్ నందు రాజీవ్ విగ్రహం వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు కంబాల ముసలయ్య టౌన్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ భూక్యా లక్ష్మి, సొసైటీ డైరెక్టర్ కేతమల్లు, నాయకులు గౌరీశెట్టి వెంక న్న, బండి యాదగిరి గౌడ్, రామకృష్ణ రెడ్డి, గండు శ్రీను, ఆకునూరి సూర్యనారాయణ పాల్గొన్నారు.

నెల్లికుదురు : స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 32 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రత్నపురం యాకయ్య ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఆదివారం నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు వారిపల్లి పూర్ణచందర్, కిసాన్ మండల అధ్యక్షులు సలగు పూర్ణచందర్, మైనార్టీ సెల్ మండల నాయకుడు ఎస్‌కే అజ్జు పాష, గ్రామ శాఖ అధ్యక్షుడు రత్నపురం యాకయ్య, నాయకులు సట్ల యాకయ్య, శంకర్, మల్లయ్య, అనిల్, లోకేష్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం అని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ అన్నారు. రాజీవ్ గాంధీ 32వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు తిరుమల కృష్ణమాచార్యులు, మచ్చ నిలయ, సిరికొండ కష్టారెడ్డి, నారాయణ, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు గబ్బెట బాబు, ఇల్లందుల భగవాన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్, రాయపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ రమేష్, కుంట రాజు, గారె భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.




పర్వతగిరి : దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆదివారం వరంగల్ డిసిసి ప్రెసిడెంట్ ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో ఎంజిఎం సర్కిల్ దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహానికి స్వర్ణ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజక వర్గం సీనియర్ నాయకురాలు తొర్రి పద్మతో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి వేడుకలు ఆదివారం 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి రాజేష్ ఆధ్వర్యంలో కాశిబుగ్గలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పిసిసి నాయకులు నల్గొండ రమేష్, మీసాల ప్రకాష్‌లు రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిప్ప వెంకటేశ్వర్లు, సూచన రవీందర్, రేణిగుంట్ల శివ, గజ్జల ఉమేష్, బత్తుల వినోద్, స్వప్న, పుష్ప, ప్రసాద్, సాజిద్, అహ్మద్, వసీం, ఖలీల్, సతీష్, రాజ్ కమల్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

మట్టెవాడ : భారతదేశానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అందించిన ముందుచూపు కలిగిన మహనేత స్వర్గీయ రాజీవ్ గాంధీ అని వరంగల్ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 32వ వర్ధంతిని పురస్కరించుకొని వరంగల్ ఎంజీఎం కూడలిలోనీ రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ తూర్పు నాయకుడు మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆయుబ్ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి వేడుకలలో ఎర్రబెల్లి స్వర్ణ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, జన్ను రవి, అధం, అనిల్, సునీల్, రాజు, తజమ్ముల్, వేణు, దినేష్, కిన్నెర, రవి, కిషన్, సారంగం, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

జనగామ కలెక్టరేట్ : మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 32వ వర్ధంతిని ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో వేరు వేరుగా జరుపుకున్నారు. రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సేవాదల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జిల్లేల సిద్దారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, లింగాల నర్సిరెడ్డి, ఆలేటి సిద్దిరాములు, బొట్ల నర్సింగరావు తదితరులు మాట్లాడుతూ ఐటి రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని, సమ సమాజ స్థాపన కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. కంప్యూటర్‌ను దేశానికి పరిచయం చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సేవాద్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, పెద్దపహాడ్ సర్పంచ్ శ్రీలత శ్రీధర్‌రెడ్డి, చెన్నోజు విజయ లక్ష్మి, పిట్టల సతీష్, జాయ మల్లేశం, కోటా నాయక్, గాజె అనిల్, మాజీ సర్పంచ్ కాల్నె ఉప్పలయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

పొన్నాల వర్గం ఆధ్వర్యంలో...

మాజీ మంత్రి, టిపిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మన్‌సాన్‌పల్లి లింగజీ, పిసిసి సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాల బడికె ఇందిర తదితరులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బడికె కృష్ణస్వామి, సలేంద్రి శ్రీనివాస్, కాముని జయ, కాముని శ్రీనివాస్, వేముల మల్లేశం, యాసారపు పరశురాములు పాల్గొన్నారు.











కేసులకు నిరసనగా నిలుపుదల దిశలో మిల్లర్లు ?

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ధాన్యం కొనుగోళ్ళను నిలిపివేసేందుకు మిల్లర్లు నిర్ణయానికి వచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికే జనగామ జిల్లాలో రెండు, మూడు రైస్ మిల్లులపై పోలీసులు కేసులు నమోదు చేసినందుకు నిరసనగా ఈ నిర్ణం తీసుకుంటున్నట్లు సమాచారం. సోమవారం ఉదయం 10 గంటల సమయంలో ఇందు కోసం జిల్లా రైస్ మిల్లర్లు ప్రత్యేకంగా సమావేశం అవుతున్నారు. రెండు, మూడు రోజులుగా జనగామ జిల్లాలో రైస్ మిల్లులపై పోలీసుల దాడులు జరుగుతున్నాయి. చీటాకోడూర్‌లోని ఓ మిల్లుపై ఇప్పటికే కేసు నమోదు కాగా మరో మిల్లుపై నమోదు చేసేందుకు రంగం సిద్దమైంది. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని చిల్పూరు సమీనంలోని ఓ మిల్లుపై కూడా కేసు నమోదు అయ్యింది. జనగామ ఎసిపి దేవేందర్‌రెడ్డి మిల్లుల్లో విచారణ కూడా జరిపారు. అంతే కాకుండా వరంగల్ సీపీ రంగనాథ్ సైతం శుక్రవారం చంపక్‌హిల్స్‌లోని ఓ మిల్లులో స్వయంగా వచ్చి విచారణ చేశారు. మిల్లుల్లో పోలీసుల జోక్యం పెరిగిపోవడంతో మిల్లర్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యతో పాటు సంబంధిత శాఖల అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోతోంది. దీంతో మిల్లర్లపై కేసుల నమోదును వ్యతిరేకిస్తూ జనగామ జిల్లాలోని మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియన్ మిల్లుల్లో ధాన్యం దింపుకోవడాన్ని నిలిపివేసేందుకు రంగం సిద్దం చేసుకున్నారు. నేటి సమావేశంలో ఈ మేరకు అధికారికంగా ప్రకటించనున్నారు.

ఎమ్మెల్యే గాదరి కిషోర్ క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-చిన్నగూడూరు



తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ అహంకారంతో మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకొని బేషరతుగా మాదిగ జాతికి క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ శాగంటి రమేష్ మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 29 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం పోరాటం చేస్తూనే సమాజంలో అనేక సమస్యలపై పోరాడుతూ ఎన్నో పథకాలను సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ఉందన్నారు. జాతిని విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్యేకు లేదని అలా మాట్లాడితే రానున్న రోజుల్లో ఓటుతో బుద్ధి చెప్పి ఇంటికి పంపించడం ఖాయమని అన్నారు. మాదిగ జాతిని అవమానపరిచే విధంగా మాట్లాడిన ఎమ్మె ల్యే పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ ప్రవీణ్ మాదిగ, మండల నాయకులు రణధీర్, కార్తీక్, సంపత్, ఉదయ్, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని జమస్థాన్‌పురం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్, టిఆర్ఎస్ యూత్ గ్రామ శాఖ అధ్యక్షుడు వెల్తూరి వినోద్(29) గుండెపోటుతో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. స్థానికులు గ్రామస్తుల కథనం ప్రకారం జమస్థాన్‌పురం గ్రామానికి చెందిన వెల్తురు వినోద్ శనివారం రోజంతా ఆటో డ్రైవింగ్ చేస్తూ సాయంత్రం ఇంటికి వచ్చారు. ఎండ తీవ్రతంతో అలసిపోయి, రాత్రి భోజనం చేసి నిద్రిస్తుండగా ఒకసారిగా ఆదివారం తెల్లవారుజామున చాతిలో నొప్పి అంటూ మృతి చెందాడని తెలిపారు. మతుడికి భార్య స్రవంతి, ఇద్దరి కూతుర్లు ఉండగా భార్య నిండు గర్భిణి కావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆటో నడిపిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న వినోద్ హఠాన్మరణంతో కుటుంబ పెద్దను కోల్పోయింది. కాగా తన భర్త మతికి గల కారణాలు వెల్లడించాలంటూ భార్య స్రవంతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.

గుండెపోటుతో సీపీఎం సానుభూతి పరురాలు మృతి

నవతెలంగాణ-గార్ల



సీపీఎం మండల కమిటీ సభ్యులు, గోపాలపురం ఉప సర్పంచ్ బొబ్బా ఉపేందర్ రెడ్డి మాతమూర్తి బొబ్బా ఐలమ్మ(80) గోపాలపురం గ్రామంలో శనివారం రాత్రి గుండెపోటుతో మరణించారు. ఐలమ్మ సీపీఎం సానుభూతి పరురాలుగా ఉన్నారు. ఐలమ్మ మృతదేహం పై సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, జిల్లా కమిటి సభ్యులు కె.కవిత, బి.హరి,మండల కమిటీ సభ్యులు కె.ఈశ్వర్ లింగం, వి.వెంకటేశ్వర్లు, ఐ.గోవింద్, ఎ.సత్యవతి, సిహెచ్.ఎల్లయ్య, డివైయఫ్ఐ నాయకులు జి.అశోక్, టి.నవీన్, బిఆర్ఎస్ నాయకులు ఎన్.నరసింహా, పి.శ్రీనివాస్, మీగడ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు హన్మంతరావు తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఐలమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతి ని తెలిపారు.

ఘనంగా బోనాల పండుగ



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామ పంచాయతీలోని చోక్లాతండలో ఆదివారం బొడ్రాయి పూజా, శ్రీ ఆంజనేయ స్వామి పూజా, ముత్యాలమ్మ తల్లికి బోనాలను ఘనంగా సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ నీలమ్మ రామునాయక్, మాజీ సర్పంచ్ బానోత్ శ్రీను, సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శి రవీందర్ నాయక్, గ్రామ పెద్దలు తెజావత్ రామచంద్రునాయక్, జేత్య, బావుసింగ్, మంగ్యా, ఫకీర, శంకర్, నెహ్రూ చంద్రశేఖర్, సురేష్, నరేష్, రాముడు, రాంలాల్, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని చర్లపాలెం ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.పాఠశాల హెచ్ఎం బుచ్చయ్య పూర్వ ఉపాధ్యాయులు తండా ప్రభాకర్, సోమిరెడ్డి, కిషన్ నాయక్, నబి సుభాష్ శేషఫని, పూర్వ విద్యార్థిని విద్యార్థులు తమ పిల్లలతో హాజరై పాఠశాల గదుల్లో కూర్చొని క్రీడా ప్రాంగణాల్లో ఆటలాడుకొని తమ జ్ఞాపకాలను నెమ్మరు వేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సరిత.రమ్య మమత, గౌతమ్, రాంబాబు,రాకేష్, ప్రభాకర్, శ్రీనివాస్, నరేందర్, ప్రవీణ్, అన్వేష్, హరీష్, స్వప్న, శైలజ, యామిని వంశీ, యాకన్న, సురేష్, శివ, రజిత, మౌనిక, వీరబాబు, మనోహర్, వెంకటేష్, శోభ, మహేశ్వరి పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేసిన ఎంపీ కవిత

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రానికి చెందిన బి.వెంకటేష్ అనారోగ్యం కారణంగా నిమ్స్‌లో చికిత్స నిమిత్తం 2,50,000 విలువగల ఎల్ఓసి మంజూరు చేయించి లబ్ధిదారులకు ఆదివారం ఎంపీ కవిత చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముత్యం వెంకన్న గౌడ్, జడ్పీ కో ఆప్షన్ మహబూబ్ పాషా, బండమీద సంపత్ తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంతో మరో ఇద్దరికీ కంటి చూపు

నవతెలంగాణ-మట్టేవాడ



హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రం వాసి రేవూరి కొమరారెడ్డి (62) గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించగా, కుటుంబ సభ్యులు భార్య రాజమ్మ కుమారులు భగవాన్ రెడ్డి కుమార్తెల సహకారంతో సమాజ హితం కోరి నేత్ర దానం చేయుటకు అంగీకరించగా, తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్, అలయన్స్‌క్లబ్ ముచ్చర్ల ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది ఎల్వీ ప్రసాద్ కంటి సేకరణ నిపుణులు జి.నరేందర్ ద్వారా కార్నియా సేకరణ చేశారు. నేత్రదానం వల్ల ఇద్దరి అంధులకు చూపునిచ్చిన వారు అవుతారని, ఇది నేత్ర వైద్య విద్య కూడా తోడ్పడుతుందని, అందరం మరణానంతరం నేత్రదానం చేసి సామాజిక బాధ్యత నెరవేర్చుకుందాం, అందరికీ ఆదర్శం అవుదాం, నేత్రదానాన్ని కుటుంబ సంప్రదాయకంగా చేసుకుందాం అని అసోసియేషన్ అధ్యక్షులు ప్రజలను కోరినారు. నేత్రదానం చేసిన వ్యక్తిని పేరు మీద బంధువులకు సర్టిఫికెట్ జారీ చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు దేవిక, భాగ్యలక్ష్మి, సుధాకర్ రెడ్డి, మల్లారెడ్డి, రాజమణి జైపాల్ రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు కొండ్రెడ్డి మల్లారెడ్డి, అలయన్స్ క్లబ్ ముచ్చర్ల బండ సాయి రెడ్డి, ఇంజనీర్ రవీందర్, రాజమణి అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, డి.రాజమౌళి, ప్రధాన కార్యదర్శి శంకర్రావు యాదవ సలహాదారు డాక్టర్ రాజేంద్రప్రసాద్ కేదారిలు పాల్గొన్నారు.

సీఎం కప్ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

ఈ నెల 22 నుండి 24 వరకు జిల్లా స్థాయిలో జరిగే ముఖ్యమంత్రి కప్ 2023 క్రీడల కార్య క్రమానికి పక్కాగా ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య ఆదేశించారు. వివిధ శాఖల వారు చేయాలిసిన పనుల పైన రూపొందించిన వివిధ కమిటీ సభ్యులతో శనివారం తన ఛాంబర్ లో కలెక్టర్ రివ్యూ చేసారు.ఇన్విటేషన్ కమిటీలో కలెక్టరెట్ ఏఓ , వరంగల్ ఆర్‌డీఓ, డీపీఆర్‌లకు బాధ్యతలు అప్పగిస్తూ ముఖ్య అతిధులకు ఆర్ డీఓ, డీవైఎస్ఓలు రేపటి లోగ ఇన్విటేషన్‌లను స్వయంగా ఇచ్చి రావాలన్నారు.ఫ్రుడ్ కమిటీలో భాగంగా క్రీడలలో పాల్గొనే వారికి, పిఈటిలకు టిఫిన్, లంచ్ ఏర్పాట్లకుగాను జీడబ్ల్యుఎంసీ సీఎంహెచ్ ఓ, వరంగల్, ఖిలా వరంగల్ తహసీల్దార్‌లు సభ్యులుగా ఉండగా స్టేజ్ డెకరేషన్‌ను సీహెచ్ఓ, ఎలక్ట్రిసిటీ పనులకు సంబంధించి జీడబ్లూయు ఈఈ క్రీడలను నిర్వహించే బాధ్యతలను డీవైఎస్ఓ, డీఈఓ, డీపీఓలకి, మండలాల నుండి బస్‌లను ఏర్పా టు చేసి క్రీడాకారులను తీసుకరావడానికి డీఈఓ, డీఆర్‌డీఓలకి డీఎంహెచ్‌ఓకీ క్రీడలు జరిగే ప్రదేశంలో మెడికిల్ కిట్ ఏర్పాటు చేసే బాధ్యతలను కలెక్టర్ అప్పగించారు. జిల్లా స్థాయిలో జరిగే ముఖ్యమంత్రి కప్ 2023 ప్రారంభం , ముగింపు కార్యక్రమాలకు సంబందించిన కమిటీ సభ్యులుగా ఆర్‌డీఓ, ఏఓ, డీఆర్‌డీఓ, డీపీఆర్‌ఓలను కలెక్టర్ నియమించారు.మినట్ టూ మినట్ ప్రోగ్రాం షెడ్యూల్ తయారు చేయాలిసింది గా డీర్‌డీఓ, ఆర్‌డీఓలకు కలెక్టర్ తెలిపారు. ప్రతీ మండలం నుండి క్రీడాకారులను జాగ్రత్తగా తీసుకరావడం, మళ్ళీ తీసుకెళ్లడం విషయంలో ఎంపీడీఓ లు జాగ్రత్త గా ఉండాలన్నారు. ఎక్కడ ఏ ఏ క్రీడలు ఏ టైంలో ఆర్గనైజేషన్ చేస్తారనే అంశం కీ సంబందించి షెడ్యూల్‌ను రేపు మధ్యాహ్నంలోగా సమర్పించలన్నారు. జిల్లాలో ముఖ్యమంత్రి కప్ 2023 కార్యక్రమం విజయవంతంగా జరిగేందుకు ఏర్పాటు చేసిన ప్రతీ కమిటీ సభ్యులు వారి వారి విధులను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే పాల్గొన్నారు.

యువతి అదశ్యం పై కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల



కుట్టు మిషనుకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్ళిన ఓ యువతి అదశ్యం పై కేసు నమోదు చేసిన ఘటన మండలంలో ఆదివారం జరిగింది.ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పీక్లితండాకు చెందిన గౌరిశెట్టి రమేష్ కూతురు గౌరిశెట్టి ప్రత్యూష పాల్వంచలోని గురుకుల కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతుంది.వేసవి సెలవులు కావడంతో ఇంటికి వచ్చింది. ఈ నెల 20 తేదీన సాయంత్రం కుట్టు మిషను వద్దకు వెళ్ళి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్ళిన ప్రత్యూష రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో బంధువులు, గ్రామస్తుల ఇండ్లలో వెతికినా ప్రత్యూష ఆచూకీ లభించక పోవడంతో తండ్రి రమేష్ స్థానిక పోలీసు స్టేషనలో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతతోనే మెరుగైన ఆరోగ్యం

ఎంపీడీఓ చల్లా ప్రకాశ్‌రెడ్డి



నవతెలంగాణ-పలిమెల

పరిసరాల పరిశుభ్రతతోనే మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎంపీడీఓ చల్లా ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లాలోని పలిమెల మండలం కేంద్రంతో పాటు పంకెన లెంకలగడ్డ గ్రామాలలో శానిటేషన్ కార్యక్రమం చేపట్టారు. ప్లాంటేషన్ నర్సరీలను పరిశీలించి కమ్యునిటి మార్కింగ్‌లు వేశారు. గ్రామంలో వృథా నీటిన రోడ్డు మీదకు రాకుండా చూడాలని కార్యదర్శులకు పలుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు శ్రీదర్ సల్మాన్,ఫీల్డ్ అసిస్టెంట్ మడప మల్లేష్, తదిరులు పాల్గొన్నారు.

హరికృష్ణకు ఎమ్మెల్సీ పరామర్శ



నవతెలంగాణ - శాయంపేట

తెలంగాణ రాష్ట్ర సాంస్కృతికశాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తండ్రి డాక్టర్ మామిడి సుదర్శన్ శనివారం అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు. ఆదివారం ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి సందర్శించి సుదర్శన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. హరికష్ణకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్సీ వెంట మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, నాయకులు పల్లెబోయిన సారయ్య, రిటైర్డ్ టీచర్ కోమటి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి















నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి వేడుకలు గణపురం మండల పార్టీ అధ్యక్షులు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో కంప్యూటర్ యుగానికి ఆద్యం పోసింది రాజీవ్ గాంధీ అన్నారు. 1989లో ఓటు హక్కు 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు కుదించి యువతకు ఓటు హక్కు కల్పించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. దేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ తీసుకువచ్చి గ్రామా లకు ఒక రూపు తీసుకువచ్చిన మహానుభావుడు, అన్నారు. భారతదేశంలో ఐటి రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, అయ్యాడన్నారు. దేశం కోసం ప్రాణం వదిలారు అంటే అది ఒక గాంధీ కుటుంబం మాత్రమే అన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువనసుందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మామిళ్ల మల్లికార్జున్ గౌడ్, ఇమ్మడి వెంకటేశ్వర్లు గణపురం టౌన్ ప్రెసిడెంట్ ఓరుగంటి కృష్ణ, మండల యువజన కాంగ్రెస్ నాయకులు పోశాల మహేష్ గౌడ్, బాల్య కుమార్ నేరెళ్ల రాజు, వార్డు సభ్యులు ఓధాకర్, గణపురం యూత్ టౌన్ ప్రెసిడెంట్ దూడపాక పున్నం యువ నాయకులు కార్తీక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ :ఏఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి మంథని శాసన సభ్యులు దుద్దిల్లశ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో మహదేవపూర్ మండల కేంద్రంలో ఆదివారం రాజీవ్ గాంధీ 32 వ వర్ధంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు అస్రార్ ఖురైషి యూత్ నాయకులు ఏజాస్ ప్రణయ్, రాజమౌళి, శంకర్ నయీమ్, తదితరులు పాల్గొన్నారు

మల్హర్‌రావు : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివని కాంగ్రెస్ నాయకులు అన్నారు.రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివద్ధి చేసిన ధ్రువ తార అసమాన సమాజంగా ఉన్న భారతదేశాన్ని ఒకే తాటిపై నిలిపిన మహెూన్నత వ్యక్తి అన్నారు. ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామిగా ఉండాలని సిడాట్ కార్యక్రమం ద్వారా టెలిఫోన్‌ను గ్రామాల్లో ఉన్న ప్రజలు ఉపయోగించే విధంగా కృషి చేసిన వ్యక్తన్నారు. మన దేశ చరిత్రలో అందరి కంటే తక్కువ వయస్సులో 40 సంవత్సరాలకే ప్రధాని పీఠాన్ని అధిష్టించి రికార్డు నెలకొల్పారన్నారు. ప్రజలకు మేలు చేయాలని తపన ఉన్నా కుటుంబం రాజీవ్ గాంధీ కుటుంబం అన్నారు. ఆయన ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యార్తలు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసి భారతదేశాన్ని అభివద్ధి బాటలో నడిపించిన మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివని ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. ఆదివారం ఆత్మకూర్ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. రాజీవ్ గాంధీ సమసమాజ స్థాపన కోసం చేసిన కషి ఎప్పటికి మరువలేనిదని అన్నారు. గ్రామాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ కృషి చేశారని అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించారని కొనియాడారు. రాష్ట్ర సర్పంచుల ఫోరం నాయకులు పర్వతగిరి రాజు,జిల్లా ఓబిసి కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, కార్యదర్శి వెల్దే వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బిక్షపతి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైపాల్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు బయ్య కుమారస్వామి, అలువాల రవి మత్స్యశాఖ చైర్మన్ బయ్య తిరుపతి,మండల ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్, పాక్స్ డైరెక్టర్స్ శీను, రాజేందర్, వార్డ్‌మెంబర్ రవియాదవ్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కాటారం : కాటారం మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ "దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను కొనియాడారు. మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంగోత్ సుగుణ, డిసిసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి ,మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లయ్య ,డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న , మంథని నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ కారెంగాల తిరుపతి గౌడ్, పార్టీ మండల ఉపాధ్యక్షులు చీమల వెంకటస్వామి ,సర్పంచ్ రఘురాం నాయక్ ,ఎంపీటీసీ రవీందర్ రావు, మాజీ సర్పంచ్ చీర్ల తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

మహాముత్తారం : మహాముత్తారం మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ32వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల అధ్యక్షులు పక్కన సడవాలి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారు చేసిన సేవలను కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ "దేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార భారతదేశాన్ని ఒకే తాటిపై నిలిపిన మహెూన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య , పుల్ల చందు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

బహుజన్ సమాజ్ పార్టీ

మండల అధ్యక్షులు కోకిల అజయ్ కుమార్



నవతెలంగాణ-గోవిందరావుపేట

గాలి వాన బీభత్సంతో నష్టపోయిన రైతులను కుటుంబీకులను ప్రభుత్వం ఆదుకోవాలని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు కోగిల అజయ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీలో గాలివానకు పూర్తిగా నష్టపోయి పైకప్పు ఎగిరి పోయి సర్వం కోల్పోయిన కుటుంబాన్ని అదే కుమార్ పరా మర్శించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లా డుతూ ఎన్టీఆర్ కాలనీ గోవిందరవుపేట గ్రామంలో శనిగా రపు ప్రమీల నిరుపేద కూలిగా అనేక ఇబ్బందులు పడుతూ జీవనాన్ని కొనసాగిస్తూ, తన కూతురిని చదివిస్తూ అనేక ఆర్థిక ఇబ్బందులలో జీవిస్తున్న తరుణంలో ప్రకృతి వారి జీవి తాన్ని శనివారం సాయంత్రం గాలివాన బీభత్సం రూపంలో మరింత అంధకారంలో కి నెట్టింది,ఇళ్ళు పంట పొలాలకు అనుకోని ఉండడంతో ఒక్కసారిగా బలమైన గాలి వారి ఇంటి రేకులు పూర్తిగా ధ్వంసం చేసింది అదేసమయంలో ఇంట్లోనే ఉన్న ప్రమిలకు రేకులు విరిగి మీద పడడంతో తలకు గాయం ఐనది, కనీసం ఒక్క రేకు కూడా లేకుండా ఇళ్ళు రేకులు మొత్తం గాలికి విరిగిపోవడంతో ఇల్లు మొత్తం చిందరవందరగా నిలువ నీడలేని పరిస్థితుల్లో దిక్కుతోచని పరిస్థితుల్లో ప్రభుత్వం నుండి తనకు జరిగిన నష్టానికి ప్రభుత్వం తరుపున ఇళ్ళు కేటాయించాలని తనకు జరిగిన ఆర్థిక నష్టానికి తక్షణ సాయంగా ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటుందనీ ప్రమీలకు ఆర్థిక సహాయం అందించడం తోపాటు డబుల్ బెడ్ రూమ్ నిర్మించి ఇవ్వాలని అన్నారు.

మాజీ స్పీకర్ పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని ఆసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జెట్టి శంకర్, రామకిష్టాపూర్ (వి) గ్రామానికి గుర్రపు బీమయ్య, రాఘవరెడ్డి పేటకు చెందిన గొల్లపల్లి అనసూర్య, రామకిష్టాపూర్ (టీ) చెందిన బొంపెల్లి శివమని, అచ్చ అమృతమ్మ లు ఇటీవల మృతి చెందడం జరిగింది. కాగా ఆదివారం మాజీ స్పీకర్ ప్రస్తుత ఎమ్మెల్సీ మృతుల కుటుంబాలను పరామర్శించి మృతులకు గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం నుండి మృతుల కుటుంబాలను ఆదుకుంటామని భరోసా కల్పించారు. మాజీ స్పీకర్ వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకులు కత్తి సంపత్, వైస్ ఎంపీపీ ఐలయ్య, వెలిశాల మాజీ సర్పంచ్ ఖమ్రుద్దీన్, రామకిష్టాపూర్ (టీ) సర్పంచ్ గునిగంటి మహేందర్, బీఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం



నవతెలంగాణ - హన్మకొండ

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నేడు హైద్రాబాద్ లోని లక్డికాపూర్, సెంట్రల్ కోర్టు హెూటల్ లో ఉదయం 11 గంటలకు జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీ జాజుల శ్రీనివాస్ గౌడ్, జాతీయ బీసీ కమిషనర్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య హాజరు అవుతున్నారని అన్నారు. ఈ విస్తృత స్థాయి సమావేశంనకు రాష్ట్ర కమటి సభ్యులు, జిల్లా కమటి, మండల కమటి స్థాయి నాయకులు, హాజరుకావాలని పిలుపునిచ్చారు.



బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-కమలాపూర్

మండలంలోని నేరెళ్ల గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. నేరెళ్ళ బీఆర్ఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా గోల్కొండ నాగరాజ్, ఉపాధ్యక్షులుగా దద్దు కుమార్ యాదవ్, నాయకం రఘపతి, ప్రధాన కార్యదర్శి బేతి శ్రీనివాస్, క్యాషియర్ కొడపాక శ్రీనివాస్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షులు గోల్కొండ నాగరాజు మాట్లాడుతూ, గ్రామ కమిటీ సభ్యులందరం కలిసి పార్టీ నాయకత్వానికి కట్టుబడి పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొంగల తిరుపతి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు శివరాత్రి తిరుపతి, బిఆర్ఎస్వి నాయకులు జెట్టి పవన్ తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ మరమ్మతు పనులు

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని పెద్దకొడపాక గ్రామంలో శనివారం రాత్రి వీచిన గాలి దుమారం వర్షాలకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు పడిపోయి, విద్యుత్ స్తంభాలు విరిగిపోయి, విద్యుత్ తీగలు తెగిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరాను అధికారులు నిలిపివేశారు. సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి ట్రాన్స్కో ఏఈ రాజ్ కుమార్ తో మాట్లాడి ఆదివారం విద్యుత్ సిబ్బందితో మరమ్మతు పనులు చేయించారు.



బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి గ్రామంలోని గ్రామ రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ బొల్లం ప్రసాద్ తల్లి బొల్లం సుశీల కొద్ది రోజుల కిందట చనిపోగా కుటుంబ సభ్యులను బీఆర్ఎస పరామర్శించింది. పార్టీ అండగా ఉంటుందని నాయకులు భరోసా కల్పించారు. ఇదే గ్రామానికి చెందిన ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న మల్యాల శివశంకర్ చనిపోగా శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వస్తుందని, ప్రభుత్వం తరవున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. చల్వాయి గ్రామానికి చెందిన గోగ్రేపాటి వెంకటేష్ తండ్రి వీరయ్య చనిపోగా కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం ఇవ్వడం జరిగింది. ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురపనేని సాయికుమార్, ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్,పద్మిరాజ్ ఉట్ల మీడియా కన్వీనర్, ఈసం సమ్మయ్య గ్రామ సర్పంచ్, బూ రెడ్డి మధు అధికార ప్రతినిధి, నాం పూర్ణ చందర్ గ్రామ కమిటీ అధ్యక్షులు, చుక్క గట్టయ్య మండల ఉపాధ్యక్షులు, రేండ్ల శ్రీనివాస్ ప్రసార కార్యదర్శి, సత్తుభద్రయ్య మండల కోశాధికారి, తొలి మలిదశ ఉద్యమకారుడు అజ్మీర సురేష్, గూడూరి శ్రీను సీనియర్ నాయకులు, జి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మెన్లు పుట్ట, శ్రీహర్షిణి ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవ పూర్ మండల కేంద్రంలో తూడి రాజు కుమార్తె కర్ణవేదన మహెూత్సవం ఆదివారం జరిగింది. పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ , భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. వార వెంట శ్రీపతి బాపు, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ మమతమనోహర్, మండల యూత్ అధ్యక్షులు అలిమ్ ఖాన్, నాయకులు మెరుగు శేఖర్ ఉన్నారు.

జెడ్పీటీసీ దంపతుల ఆశీర్వచనాలు

మహదేవపూర్ మండలంలోని కుదురుపల్లి గ్రామంలో ఆదివారం జిముడ రాజబాబు సారక్క ఇద్దరు కుమార్తెల కర్ణ వేదన కార్యక్రమం జరిగింది. మహాదేవపూర్ జెడ్పిటిసి అరుణ శ్రీనివాస్ దంపతులు హాజరై ఆశీర్వదించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

చల్లా ఆశీర్వాదం

మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన సూరం శ్రీనివాస రెడ్డి-స్వరూప కుమార్తె వివాహం కాటారం మండలంలోని బిఎల్ఎం గార్డెన్స్ లో ఆదివారం జరిగింది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం సహకార బ్యాంకు చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అలాగే సంతోషం స్వరూపసమ్మిరెడ్డి కుమార్తె సుప్రియ భగవాన్ రెడ్డి, బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన జంగలి శారదపూజిత శ్రీనివాస్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. దుబ్బగూడెం గ్రామంలో కర్ణ వేదన కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట దుర్గ మల్లయ్య, జిల్లెల్ల మల్లేష్ తదితరులు ఉన్నారు.

ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆశీర్వచనాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలం లోని చల్వాయి గ్రామంలోని బీఎస్ఎఫ్ జవాన్ గట్టి ప్రదీప్ వివాహ మహెూత్సవానికి ఏఐసీసీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క ఆదివారం హాజరై వధువరులను ఆశీర్వదించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, మహిళ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి మరియు ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి- అనిల్ యాదవ్, బిజ్జ కృష్ణస్వామి, జక్కి ప్రభాకర్, సతీష్ యాదవ్, నవ యువ యూత్ గ్రామ అధ్యక్షులు సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు భరోసా కౌన్సిలర్ పూర్ణచారి

నవతెలంగాణ -పరకాల

నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా మనోధైర్యాన్ని నింపేందుకు నేనున్నానంటూ మున్సిపాలిటీ పరిధి తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి ఆదర్శంగా నిలిచారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలో విలీనమైన గ్రామం రాజుపేట ఆరో వార్డులో ఇటీవల కాలంలో అనారోగ్యంతో పురాణం వెంకటేష్ మృతిచెందగా బాధత కుటుంబానకి 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను అందించి భరోసా కల్పించారు. వార్డు ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఆయనను అభినందించారు. వెంకటేష్ కుటుంబ సభ్యులు భార్యముగ్గురు పిల్లలు, స్థానికులు నాగరాజ్, ఎల్ల స్వామి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

రేపు జిల్లా ప్రభుత్వాస్పత్రిలో సదరన్ క్యాంపు

నవతెలంగాణ-మహదేవపూర్

రేపు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వంద పడకలప్రభుత్వ ఆసుపత్రిలో సదరన్ క్యాంపు జరుగుతుందని ఐకేపీ ఎపిఎం రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్యాంప్‌నకు హాజరై శాశ్వత సర్టిఫికెట్ తీసుకోవాలని అన్నారు. మహాదేవపూర్ మండలంలో 11మంది ఉన్నారని, మహాదేవపూర్ ఒక్కరు, ఎడపల్లి ఒకరు, బొమ్మపూర్ ఒక్కరు, కాలేశ్వరం ఒక్కరు, మహాదేవపూర్ లో నలుగురు, సూరారం ఇద్దరు, అంబటిపెల్లిలో ఒకరు, బెగులూరు ఒకరు ఉన్నారని అన్నారు. వీరు మాత్రమే క్యాంప్‌నకు హాజరు కావాలని అన్నారు. ఇప్పటికే వారికి సమాచారం ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.

చిక్ పేట్ దొన్నె బిర్యానీ హౌస్ ప్రారంభం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన చిక్ పెట్ దొన్నె బిర్యాని హౌస్‌ను ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ స్థానిక కార్పొరేటర్ సోదా కిరణ్‌తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. బిర్యాని హౌస్ నిర్వాహకులు మితులేష్ మాట్లాడుతూ హనంకొండ నగరంలో మొట్టమొదటగా బిర్యానిలో చాలా వెరైటీ రకాలు ఉంటాయన్నారు. సౌత్ ఇండియన్స్ నెంబర్ వన్ దొన్నె బిర్యాని బ్రాంచీలు ముఖ్యంగా కర్ణాటక, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాలలోని పెద్దపెద్ద నగరాలలో ఉన్నాయన్నారు. హనుమకొండలోనూ ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

జనరిక్ మెడికల్ స్టోర్ ప్రారంభం



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండ గోపాల్పూర్ క్రాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జనరిక్ మెడికల్ స్టోర్‌ను నిర్వాహకులు ఆదివారం ఘనంగా ప్రారంభించారు. జనరిక్ మెడికల్ స్టోర్ ప్రారంభ అనంతరం స్టోర్‌ను సందర్శించిన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ నిర్వాహకులు నరేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రజలందరూ జనరిక్ మెడికల్ స్టోర్స్‌ను సందర్శించి కావాల్సిన మెడిసిన్ జనరిక్‌లో కొనాలని ఆయన సూచించారు. జనరిక్ మెడికల్ షాప్ నిర్వాహకులు వంకాటి నరేష్ మాట్లాడుతూ జనరిక్ మందుల పై ప్రజలు అవగాహన పెంచుకోవాలని అన్నారు. జనరిక్ మందులు వాడడం ద్వారా మందుల ఖర్చు తగ్గి కొంత ఆర్థిక భారం తగ్గుతుంది అన్నారు. సేవ చేయాలనే ఉద్దేశంతోనే జనరిక్ మెడికల్ షాప్ ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, కార్పొరేటర్లు సోదా కిరణ్, మామిండ్ల రాజు, వంకాటి శ్రీనివాస రావు, గోపాల్, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రంగోలి రెస్టారెంట్ ప్రారంభం



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో రంగోలి రెస్టారెంట్‌ను కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క ఆదివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నియోజక వర్గ కో-ఆర్డినేటర్ గొల్ల పెల్లి రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుంటోజు శంకరయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, పట్టణ అధ్యక్షులు వంగ రవియాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి మధు,యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వంశీ కష్ణ,మాజీ ఉప సర్పంచ్ ఏళ్లవుల అశోక్, ఓరుగంటి అనిల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై నేలవాలిన చెట్ల తొలగింపు



నవతెలంగాణ - శాయంపేట

పక్క ఫోటోలో శనివారం రాత్రి కురిసిన అకాల గాలి దుమారం వర్షాలకు కూలీన చెట్లను కట్టర్‌తో కటింగ్ చేస్తున్న వ్యక్తి కూలి అనుకుంటే పొరపడినట్లే. సాక్షాత్తు గ్రామ సర్పంచ్ తాటికొండ మౌనిక భర్త రవి కిరణ్. శనివారం రాత్రి వీచిన భారీ ఈదురు గాలులకు నాలుగు ట్రాన్స్‌ఫార్మర్లు, పెద్ద పెద్ద భారీ వక్షాలు, 8 విద్యుత్ స్తంభాలు నేలవాలాయి. దీంతో స్పందించిన సర్పంచ్ భర్త రవికిరణ్ ఆదివారం స్వయంగా రంగంలోకి దిగి యువకుల సహాయంతో కట్టర్ మిషన్ కిరాయికి తెచ్చుకొని రోడ్డుపై నేల వాలిన చెట్లను కటింగ్ చేస్తూ క్లియరెన్స్ చేశారు. సర్పంచ్ భర్త హెూదా ఉన్నప్పటికీ స్వయంగా రంగంలోకి దిగి పనులు చేస్తుండడంతో గ్రామస్తులు రవికిరణ్‌ను అభినందించారు. విద్యుత్ అధికారులకు విషయం తెలియజేసి విద్యుత్ క్రమబద్ధీకరణ పనులు చేపడుతున్నారు.

ఘనంగా శ్రీ మేధా దక్షిణామూర్తి విగ్రహ ప్రతిష్టాపన



నవతెలంగాణ- పరకాల

పట్టణంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయంలో ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శ్రీ మేధా విగ్రహ ప్రతిష్టాపన ఆలయ అర్చకులు సంపత్‌కుమార్ శర్మ ప్రతిష్టాపించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆలయంలో ధర్మకర్తల సహాయంతో విగ్రహ ప్రతిష్టాపన చేయడం జరిగిందని , వారి సహాయంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. అనంతరం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ధర్మకర్తలకు, ప్రజాప్రతినిధులకు, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత -రామకృష్ణ ,వైస్ చైర్మన్ రేగురు జయపాల్ రెడ్డి ,స్థానిక వార్డు కౌన్సిలర్లు ,కో -ఆప్షన్ సభ్యు లు, నాగ బండి విద్యాసాగర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, తదితరులు పాల్గొన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు



నవతెలంగాణ-ఆత్మకూర్

హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రానికి చెందిన రేవూరి కొమురారెడ్డి 62సం. ఆదివారం గుండె పోటుతో మరణించగా కుటుంబ సభ్యుల అంగీకారంతో సమాజ హితం కోరి నేత్రదానం చేయుటకు ముందుకు వచ్చారు. తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్, అలయన్స్ క్లబ్ ముచ్చర్ల ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది ఎల్వి ప్రసాద్, ఐ టెక్నీషియన్ నరేందర్ ద్వారా కార్నియా సేకరణ నేత్రదానం చేసారు. ఈ నేత్రదానంతో ఇద్దరి అందులకు చూపు నిచ్చినారని,నేత్ర వైద్యవిద్య కు కూడా తోడ్పడు తుందని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపి నేత్రదాన సర్టిఫికెట్ అందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు దేవికి, భాగ్యలక్ష్మి,రమాదేవి,సుధాకర్ రెడ్డి,రాజమణి,దేవాల్ రెడ్డి, మల్లారెడ్డి,జయపాల్‌రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు కొండ్రెడ్డి మల్లారెడ్డి,లయన్స్ క్లబ్ ముచ్చర్ల బండ సాయిరెడ్డి, రవీందర్ ఇంజనీర్, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

అక్కంపేట 12వ వార్డులో తాత్కాలిక నీటి సరఫరా

'నవతెలంగాణ' కథనానికి స్పందన



నవతెలంగాణ-ఆత్మకూర్

మండలంలోని అక్కంపేట గ్రామంలో 12 వ వార్డు పరిధిలో వాటర్ ట్యాంకర్ ద్వారా ఆదివారం తాత్కాలిక నీటి సరఫరా చేశారు. అక్కంపేట '12వ వార్డులో నెలల తరబడి నీళ్లు రావడం లేదు' అనే వార్త కథనం నవ తెలంగాణ పత్రికలో ప్రచురితమైన విషయం విధితమే.వెంటనే స్పందించిన మండల ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి సంపూర్ణ గ్రామపంచాయతీ సిబ్బందితో 12వ వార్డులో వాటర్ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయించారు. నవతెలంగాణ పత్రిక విలేకరితో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రెండు, మూడు రోజుల్లో అక్కంపేట గ్రామంలో పర్యటించి వార్డులలో నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించి నీటి సరఫరా చేపిస్తామని తెలిపగ..వార్డు సభ్యులు మాట్లాడుతూ మండల అధికారులు వార్డులో పర్యటించి నీటి సమస్యను పూర్తిగా పరిష్కరించాలని వేడుకుంటున్నారు.దీంతో నవ తెలంగాణ పత్రికకు వార్డు సభ్యులు,ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.